SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రసచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా

ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజెంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
సంవత్సర చందా	20-80	26-00
అర్ధ సంవత్సరం	10-40	13-00
మూడు నెలలకు	5-20	6-50
విడి ప్రతి	0-40	

FOUNDER : VIRAHARAKA K. NAGESWARARAO

ఉదయం *** విజయవాడ శనివారం 9—5—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 38 6 పుటలు 12 పైసలు

భివాండీలో కర్ఫ్యూ విధించినా దౌర్జన్యకాండ కొనసాగింపు

గురువారం అల్లర్లలో 13 మంది మృతి: 200 మంది అరెస్టు

బొంబాయి, మే 8

ఇక్కడికి 50 కిలోమీటర్ల దూరంలోగల భివాండీ నగరంలో గత సాయంకాలంనుంచి చెలరేగిన అల్లర్లలో 13 మంది మరణించారు. లూటీలు, గృహదహనాలు జరిగాయి. 87 మంది గాయపడ్డారు 200 మంది అరెస్టు అయినారు గత అర్ధరాత్రి నుంచి కర్ఫ్యూ విధింప బడినప్పటికీ ఉద్రిక్తత తగ్గలేదు.

భివాండిలో సంఘటనలు ప్రధాని ఆందోళన

న్యూఢిల్లీ, మే 8 : మహారాష్ట్రంలోని భివాండిలో సంభవించిన వరుస సంఘటనలపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనేడు తన విచారాన్ని, ఆందోళనను వ్యక్తం చేశారు.

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఈ సంఘటనలను గురించి ఆమె ప్రస్తావిస్తూ కొందరు అల్లర్లు ప్రారంభించినప్పుడు, చివరకుతప్పనిసరిగా అల్పసంఖ్యాకవర్గాలు బాధలకు గురికావడం జరుగుతున్నదన్నారు.

అల్లర్లకు దిగే వారిని చట్టరీత్యా గట్టిగా తగిన చర్య ప్రభుత్వం తీసుకోవలసి, అంతేకాని ప్రజలు తమకు తామై చర్యలు తీసుకొనరాదన్నారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి హోం మంత్రి శ్రీ వి.పి. నాయకు వేడు భివండి వరయనమై వెళ్లారు.

గత రాత్రి పోలీసులు భాష్పవాయు ప్రయోగం విఫలం కాగా కాల్పులు జరిపారు.

విశ్వహిందూ జయంతి ఉత్సవాలపందర్భంగా సాగుతున్న పెద్ద వూరేగింపుపై కొందరు రాళ్లు రువ్వటం, ద్రావకం గోళాలు విసరడం జరిగింది. దొమ్మీలు అల్లర్లు ఆ వెంటనే తీవ్రతరమైనాయి.

ఈ అల్లర్లలో ఇంతవరకు 203 మందిని అరెస్టు చేశారు. 87 మంది గాయపడ్డారు. పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగా ఉన్నది. అదనపు పోలీసు బలగాలను రప్పించారు.

నేడు కూడా భివండీ నగరంలో రాళ్లు రువ్వుతున్న సంఘటనలు కొనసాగుతున్నాయి. రోడ్లపై పోలీసుల శకటాలు తిరుగకుండా ఆటంకాలుపెట్టబడుతున్నాయి.

36 గంటల కర్ఫ్యూ విధింపబడిన తరువాతకూడా చెదురుమదురు దొమ్మీలు అల్లర్లు జరుగుతూనే ఉన్నాయి. ఈ అల్లర్లు అకస్మాత్తుగా సంభవించినవని భావిస్తున్నారు. శివాజీ జయంతి వూరేగింపుపై సోడా బుడ్డు, రాళ్లు ద్రావకం బుడ్డు విసిరి వేసిన గుంపులకు ఊరేగింపులోని గుంపులకు ఘర్షణతో ఇది ప్రారంభమైంది. నిన్న లూటీలు, దహనాలు జరిగాయి. పోలీసులు అనేక బారుల తుపాకులు కాల్చిగాని గుంపును అదుపు చేయలేకపోయారు. ఈ నగరం చేనేత వస్త్రాలకు ప్రధానంగా ఉండే నగరం.

అర్ధ రాత్రి తర్వాత ఈ ప్రాంతం సందర్శించిన పి.టి.ఐ. విలేఖరికి షాపులు, చేనేత కార్ఖానాలు, మగ్గాలు తగులబడిపోతూ కనపడ్డాయి. బొంబాయినుంచి ఇతర సమీప ప్రాంతాలనుంచి అగ్నిమాపక దళాలను పోలీసు బలగాలను రప్పించారు.

థానా కలెక్టర్ శ్రీ డి.ఎన్. జవూర్‌కు 50 మంది పోలీసులకు గాయాలు తగిలాయి. డిప్యూటీసూపరింటెండెంట్‌కుకూడా గాయాలు తగిలాయి. ఆయనను మరొక ఇన్‌స్పెక్టర్‌ను వెంటనే ఆసుపత్రికి తరలించవలసి వచ్చింది.

భివాండీ అల్లర్ల ఉద్రిక్తత అత్యంత తీవ్ర దశలో ఉన్న కారణంగా అత్యధిక పోలీసు శాఖాధికారులు అంతా అక్కడే మకాం వేసి ఉన్నారు.

పోలీసులు గత రాత్రి మొదట బాష్పవాయుగోళాలను ప్రయోగించి ప్రయోజనం లేకపోగా కాల్పులు జరిపారు.

అల్లర్లు సుమారు గత సాయంకాలం 5—30 గంటల ప్రాంతంలో ప్రారంభించాయి. అర్ధరాత్రికి ముమ్మరంగా చెలరేగాయి.

ఊరేగింపుపై రాళ్లు సోడా బుడ్లు ఇండ్లలోనుంచి రువ్వబడ్డాయని గత రాత్రి ప్రొద్దుపోయాక వెలువడిన పోలీసు ప్రకటన తెలుపుతున్నది. అటుతర్వాత ఊరేగింపు గుంపులు గుంపులుగా చెదరిపోయి దొమ్మీ ప్రారంభమైంది.

గత రాత్రి తొలి ప్రకటన సమయానికే 105 మంది గాయపడ్డారు.

ముఖ్యమంత్రి ప్రయాణం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ నేటి మధ్యాహ్నం భివాండి పయనమై వెళ్లారు. మహారాష్ట్ర హోంమంత్రి కూడా అయిన శ్రీ వి.పి. నాయక్ భివాండి పరిస్థితులను స్వయంగా గమనించదలిచారు.

అక్కడ అరవై వేలు జనాభాగల ఈ నగరం నేటి మధ్యాహ్నంకూడా పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగా ఉంది. పోలీసుల గస్తీ నగరమంతటా ఏర్పాటు చేయబడినది.

సమీప గ్రామాల్లో ఉద్రిక్తత

బొంబాయి, మే 8: భివాండిలో దవుర్జన్యాలూటీలు, హింసాకాండ జరపడానికి కృత నిశ్చయంతో చేరిన గుంపులను చెల్లా చెదరు చేయడానికి నేటి మధ్యాహ్నం పోలీసులు పెక్కు దఫాలు కాల్పులు జరిపినట్లు అధికారిత్వా నేడిచ్చిన వెల్లడించారు.

భివాండీలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి కొంతవరకు సమీప గ్రామాలకు కూడా విస్తరించినట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

బొంబాయి నగరానికి 50 కిలో మీటర్ల దూరంలో భివాండి, బొంబాయి—ఆగ్రా రోడ్డు మీద వుంది. నిరంతరం రద్దీగా వుండే ఈ రోడ్డు మీద రాకపోకలకు అవరోధాలు ఏర్పడినట్లు అధికార ప్రతినిధి చెప్పారు.

సాయంకాలం ఆరు గంటలకు పరిస్థితి మెరుగుపడినట్లు తెలిసింది.

రాజమండ్రిలో పోలీసు దౌష్ట్యం

నిరసనగా పట్టణంలో వర్తకుల హర్తాళ్

రాజమండ్రి, మే 8 : ఆర్గురు జట్టు హమాలీలపైన, స్థానికవర్తకుని బంధువులొకరిపైన పోలీసుల దవుష్ట్యానికి నిరసనగా హర్తాల్ జరపాలని వాణిజ్య మండలి ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని రాజమండ్రి పట్టణంలో నేటి ఉదయం హోటళ్ళు, సోడాషాపులు మినహా మిగిలిన వ్యాపారసంస్థ లన్నింటిని మూసివేసి హర్తాల్ పాటించారు.

ఆర్గురు హమాలీలు స్థానిక వర్తకుని బంధువుదేవను చెరువు, వెలుగు బండ గ్రామాలలో జీడిగింజలను కొని లారీలో సరకు ఎక్కించి తిరిగి వస్తుండగా పోలీసులు ప్రభుత్వ అనుపత్రి సమీపంలో ఎలాంటి హెచ్చరిక లేకుండానే కారణం తెలుపకుండానే వారిని పట్టుకు కొట్టినట్లు చెప్పబడుతోంది.

మొన్న మంగళవారంనాడు కొంతమంది హమాలీలు దొంగసొట్టుకొని కొట్టారని, దానితో పోలీసులు దేవన్ చెరువు వెలుగు బండ గ్రామాలనుంచి తిరిగి వస్తున్నవారే ఆ కొట్టినవారు అంపువుంటారని తప్పుగా భావించి లాఠీచార్జి జరిపారని తెలిసింది జట్టు హమాలీలు బుధవారంనాడు సమావేశమై పోలీసుల అత్యాచారాన్ని ఖండించారు.

ఈ సంఘటనకు బాధ్యులయిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలని కోరుతూ వాణిజ్య మండలివారు అధికారులకు తంతి ఇచ్చారు. (స్వ.వి.)

పాంతీయ రవాణా అధికారుల మహాసభ

మే 17 హార్స్లీ కొండలపై ఏర్పాటు

తిరుపతి, మే 8 : ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ రవాణా అధికారుల మహాసభ ఈ నెల 17 నవ తేదీన హార్స్లీ కొండలపై జరగుతుంది.

రాష్ట్రంలో రోడ్డు రవాణాను అభివృద్ధిపరిచి, ఆదాయాన్ని అధికం చేసేందుకు గ్రామీణ ప్రాంతాలకు కూడా రవాణారి సౌకర్యాలను విస్తరింపజేసే విషయం గురించి ఈ మహా సభలో చర్చిస్తారు.

కర్నూలులోని రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ పి. వెంకటరత్నం, చిత్తూరులోని ప్రాంతీయ రవాణా శాఖాధికారి శ్రీ పి. చల్లారావు మొన్న హార్స్లీకొండలను సందర్శించి అక్కడి చేయవలసిన ఏర్పాట్ల గురించి పరిశీ

మిగతా 1 వ కాలంలో

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 8 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104.0 డిగ్రీలు (ఫారెన్‌హీట్).

మద్రాసులో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 99.6 డిగ్రీలు ఫారెన్ హీట్.

భారతపై స్పైరో అగ్న్యూ నిందాపూరిత వ్యాఖ్యలు

అమెరికా ప్రభుత్వానికి ఢిల్లీ తీవ్ర నిరసన

న్యూఢిల్లీ, మే 8 : అమెరికా ఉపాధ్యక్షుడు స్పైరో అగ్న్యూ కొద్దిరోజులక్రితం కంబోడియాలోని పరిణామాల గురించి టెలివిజన్‌లో మాట్లాడుతూ భారత్ గురించి అప్రతిష్ఠాకరమైన వ్యాఖ్యలు చేసినందుకు భారత ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి తీవ్ర నిరసనలు తెలియజేసింది.

భారత ప్రభుత్వం ఇటు న్యూఢిల్లీలోను (అమెరికా రాయబార కార్యాలయానికి) అటు వాషింగ్టన్‌లోను (అమెరికా ప్రభుత్వానికి) తన నిరసనలను తెలియజేసిందని అభిజ్ఞ దవుత్య వర్గాల ద్వారా వెల్లడయింది.

అమెరికా సేనలు కంబోడియాలో ప్రవేశించిన 48 గంటల తర్వాత అంటే మే 3వ తేదీన శ్రీ అగ్న్యూ టెలివిజన్‌లో మాట్లాడుతూ కంబోడియాలోని అంతర్జాతీయ పర్యవేక్షక బృందం అధ్యక్ష పదవిని నిర్వహిస్తున్న భారత దేశం, సోవియెట్ యూనియన్ వ్యతిరేకత మూలంగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.

ఈ వ్యాఖ్య పూర్తిగా అల్లరికోసం చేసినదిగా అధికారవర్గాలవారు గతరాత్రి తెలిపివున్నారు.

అంతర్జాతీయ పర్యవేక్షక బృందాన్ని పునః సమావేశ పరచడానికి భారత విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ సర్వ ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసివుండి కూడా శ్రీఅగ్న్యూ అంత వ్యాఖ్యను చేయడం పార్లమెంటరీ వర్గాలకు విస్మయం కలుగజేసింది.

పదవీ చ్యుతుడయిన కంబోడియా ప్రధాని ప్రిన్స్ సిహనోదవ్ సిహ నొకు అభ్యర్థనపై పర్యవేక్షక బృందం సమావేశాలు వాయిదా పడ్డాయి. బృందాన్ని పునః సమావేశ పరచాలన్న తన వాంచను భారత ప్రభుత్వం పార్లమెంటులోను బయటా కూడా వ్యక్తం చేసింది. కాని కెనడా, పోలెండ్‌లో వివిధ కారణాల దృష్ట్యా వ్యతిరేకిస్తున్నాయి.

పర్యవేక్షక బృందం ఇష్టాలోష్ఠ సమావేశాన్ని న్యూఢిల్లీలో ఏర్పాటు చేయాలన్న భారత సూచనకు పోలెండ్, కెనడాలనుంచి అనుకూలమయిన సమాధానం లభించలేదన్ని తెలిసింది. ఇది ఇట్లా వుండగా శ్రీ అగ్న్యూ వ్యక్తం చేసిన తప్పు అభిప్రాయాలు అపహాస పూరితంగాను, పొరబాటుతో కూడినవిగా వున్నాయని ఇక్కడి వర్గాలవారు అన్నారు.

ఏత్యేక విదర్భ ఉండాలన

ఢిల్లీకి 1000 మంది ప్రయాణం

నాగపూర్, మే 8 మహావిదర్భ రాజ్య సంఘర్ష సమితి కన్వీనరు శ్రీ బాలకృష్ణ వాష్ణేక, తమ సమితి కార్యకర్తలు వెయ్యి మంది ఈ నెల 19 న ఢిల్లీ చేరి, ప్రత్యేక విదర్భరాష్ట్ర సాధనకు గాను అన్ని పార్టీల సహకారాన్ని పొందడానికి ప్రయత్నించగలరని ప్రకటించారు.

తమ కార్యకర్తలు మూడు రోజులు ఢిల్లీలో వుండగలరని, రాష్ట్రపతికి నివేదిక సమర్పించగలరని ప్రధానికి, దేశీయాంగమంత్రికి కూడా దాని ప్రతులను అందజేసి వివిధ పార్టీల నాయకులను కలుసుకొని తమ వాదనను వివరించి వారి సహాయాన్ని అర్థించగలరని కూడా ప్రకటించారు.

అమెరికా ఉన్నతాధికారి రాజీనామా

నిక్సన్ చర్యలకు నిరసనగా

వాషింగ్టన్, మే 8: వాషింగ్టన్ ప్రభుత్వంలో యువజనులతో సంబంధాలకు సంబంధించిన ఉన్నతాధికారి ఆంతాని మహోట్ నిన్న తన పదవికి రాజీనామా చేశారు.

యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు, సమ్మెలు జరుపుతున్న విద్యార్థుల పట్ల అధ్యక్షుడు నిక్సన్ వివరీతమైన ఎత్తుగడలతో వ్యవహరిస్తున్నారని, విద్యార్థుల అగచాట్లను వినడానికి కూడా ఆయన నిరాకరించారని శ్రీ మహోట్ ఆరోపించారు.

నిక్సన్ విద్యార్థి వ్యతకులను నిందించారని, గత సోమవారంనాడు మరణించిన నలుగురు విద్యార్థులపైనవే అన్న మోపారని నిక్సన్ బాధ్యతారహితంగా ప్రవర్తిస్తున్నారని ఆయన విమర్శించారు.

ఇదిలా ఉండగా నిక్సను మంత్రివర్గంలో సభ్యుడైన వాల్టర్ హెకెల్ నిక్సన్‌కు లేఖ వ్రాస్తూ అమెరికాలోని యువకులతో వైరం తెచ్చుకుని ప్రభుత్వం ప్రమాదస్థితిలో పడుతున్నదని గట్టిగా హెచ్చరించారు. తన దూర దృష్టివల్ల నిక్సన్ దేశంలో అపకీర్తిపాలైనారని శ్రీ మహోట్ పేర్కొన్నారు.

భరణాల రద్దుకు రాజ్యాంగ సవరణ

బిల్లు ప్రతిపాదనకు ప్రభుత్వ సంకల్పం

లోక్‌సభాపతికి చవాన్ లేఖ

న్యూఢిల్లీ, మే 8

మాజీ సంస్థానాధీశుల రాజభరణాలు, ప్రత్యేక హక్కులు రద్దుచేసే ఉద్దేశ్యంతో రాజ్యాంగాన్ని సవరించడానికి ప్రభుత్వం ఒక బిల్లును ప్రవేశపెట్ట తలపెట్టినదని తెలియజేస్తూ, దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ నేడు లోక్‌సభాపతికి లేఖ వ్రాశారు

కేంద్ర మంత్రి వర్గం అంతరంగిక వ్యవహారాల సంఘం సమావేశం జరిగిన వెంటనే దేశీయాంగ మంత్రి ఈ లేఖ వ్రాశారు. ఈ సమావేశంలో బిల్లును గురించిన నిర్ణయం జరిగింది.

లోక్‌సభ నిబంధనల ప్రకారం, రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశ పెట్టడానికి 7 రోజుల నోటీసు యివ్వవలసి ఉన్నది.

లోక్‌సభ కార్యక్రమాల సలహా సంఘం ఈ విషయం పరిశీలించి, బిల్లు ప్రతిపాదనకు తేదీని నిర్ణయిస్తుంది.

మాజీ సంస్థానాధిపతులకు సంబంధించి రాజ్యాంగంలో గల అధికరణాలను తొలగించాలని కోరే సాదాబిల్లుగా ఈ బిల్లు ఉండగలదని, అభిజ్ఞ వర్గాల వారు తెలిపారు.

మాజీ సంస్థానాధిపతులకు యివ్వ తలపెట్టిన "తాత్కాలిక అలవెన్సులు;; ఈ బిల్లులో ప్రస్తావితం కావని వారు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదింప బడిన తర్వాత వీటి విషయం పరిశీలించ బడుతుంది.

పార్లమెంట్ వచ్చే సమావేశంలో ఈ బిల్లుపై వివరంగా చర్చ జరగ గల సూచనలు ప్రస్తుతం కాన వస్తున్నాయి.

ఈలోగా, "తాత్కాలిక అలవెన్సులు;;ను గురించి చర్చలు జరపడానికి మాజీ సంస్థానాధిపతులను ప్రభుత్వం ఆహ్వానించవచ్చు.

మాజీ సంస్థానాధీశులు ప్రధానితోను, దేశీయాంగ మంత్రితోను సమావేశం కాగల అవకాశం లేక పోలేదు.

రాజభరణాలు, ప్రత్యేక హక్కుల రద్దు బిల్లు, ప్రస్తుత బడ్జెట్ సమావేశంప్రారంభం నుంచి దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తించింది.

ఈ చట్టాన్ని తీసుకు రాగలమని కేంద్ర ప్రభుత్వం తెలిపి వున్నది. కాగా, రాజభరణాలు ప్రత్యేక హక్కులు రద్దుకు రాజ్యసభ చేసిన తీర్మానం ఈ బిల్లువల్ల మంజూరుకు, ఆదేశాన్ని యిచ్చినట్లయింది.

భరణాలు, ప్రత్యేక హక్కుల రద్దుకు ప్రభుత్వ సంకల్పాన్ని సూచిస్తూ, దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ మొత్తం ఆరు వందల చిల్లరమాజీ సంస్థానాధిపతులకు విడివిడిగా లేఖలు వ్రాశారు.

ఈ విషయంలో సహకార మివ్వవలసిందని ఆయన వారిని ఆ లేఖల్లో కోరారు.

గిరి ఎన్నిక కేసు: 11న కోర్టు తీర్పు

సుప్రీంకోర్టులో వాదోపవాదాలు పూర్తి

న్యూఢిల్లీ, మే 8

రాష్ట్రపతి ఎన్నిక కేసులో సుప్రీంకోర్టు తన ఉత్తర్వులను మే 11 న ప్రకటిస్తుంది.

సోమవారం ఉదయం 10.30 గంటలకు సుప్రీంకోర్టు బెంచి ప్రత్యేకంగా సమావేశమై తన ఉత్తర్వులు ప్రకటిస్తుంది కోర్టు సెలవులు ఆనాడే ప్రారంభం కావలసి వున్నది.

రాష్ట్రపతిగా శ్రీ వి. వి. గిరి ఎన్నికను సవాలు చేస్తూ దాఖలైన దరఖాస్తులపై తీర్పును సుప్రీంకోర్టు నేడు వాయిదా వేసింది. ఈ కేసులో వాదోపవాదాలు నేడు పూర్తయినాయి.

సుప్రీంకోర్టు సెలవులకు ముందు తీర్పు ప్రకటించడం కష్టమని, ఈదరఖాస్తులు విచారించిన అయిదుగురు న్యాయమూర్తుల బెంచి అధ్యక్షుడు శ్రీ సిక్రీ అంతకు ముందు పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు ముందు మొత్తం నాలుగు దరఖాస్తులు దాఖలైనాయి. అవి దాఖలు చేసిన వారి పేర్లు ఇవి : శ్రీ అబ్దుల్ ఘనీదార్ (ఎం.పి.), శ్రీ శ్రీరామరెడ్డి (ఎం.పి.) డెప్రోడూస్‌కు చెందిన డాక్టర్ పూల్‌సింగ్, శ్రీ శివకృపాల్‌సింగ్.

మంగళ దరఖాస్తుదారు శ్రీ చరన్‌లాల్ సాహూ తమ దరఖాస్తును ఉపసంహరించుకున్నారు.

వాదోపవాదాలు ప్రారంభించడానికిముందు, శ్రీయుతులు వి. వి. గిరి, మొరార్జీ దేశాయ్, జగ్‌జీవన్‌రామ్, చవ్హాన్, ఉభయ కాంగ్రెస్ నాయకులు, పార్లమెంటు, శాసన సభల సభ్యులతో సహా మొత్తం 117 మంది సాక్షుల సాక్ష్యాలను సుప్రీంకోర్టు రికార్డు చేసింది.

శ్రీ గిరిపై చేయబడిన అరోపణలలో, శ్రీ సంజీవరెడ్డి పేర్ని విమర్శించే ఒక కరపత్రం ప్రచురణ, పంపిణీ శ్రీ గిరికి అనుకూలంగా వోటు చేయవలసిందని వోటర్లపై శ్రీమతి గాంధి, ఆమె మంత్రివర్గ సహచరులు తెచ్చిన ఒత్తిడి వున్నాయి. ఈ ఆరోపణలపై వాదోపవాదాలు జరిగాయి.

నేడు సుప్రీంకోర్టు తన తీర్పును వాయిదా వేయడానికి ముందు శ్రీ వి. వి. గిరి న్యాయవాది శ్రీ సి. కె. దఫ్తరీ తమ వాదాన్ని కొనసాగిస్తూ, శ్రీమతి గాంధి కోర్టుకు హాజరు కావలసిన అవసరాన్ని కల్పించే విషయాలేమీ దరఖాస్తుదారుల తరపున చెప్పబడనందున ఆమెను కోర్టుకు పిలిపించడం జరగలేదని, తెలియజేశారు.

శ్రీమతి గాంధి, శ్రీ వి. వి. గిరి లాలూచీ అయినారన్న విషయం ఋజువు పర్చవలసిన బాధ్యత దరఖాస్తుదారులదేనని ఆయన అన్నారు. శ్రీయుతులు మొరార్జీ దేశాయ్, సంజీవరెడ్డి మినహా మిగతా హాజరైనారా శ్రీమతి గాంధికిగాని శ్రీ గిరికిగాని కరపత్రంతో సంబంధంవున్నట్లు చెప్పలేదని, వారు చెప్పినది కూడా అనుమానాలు, వూహాంపై ఆధారపడినదని శ్రీ దఫ్తరీ పేర్కొన్నారు.

కరపత్రం గురించి తాము ప్రధానికి లేఖ వ్రాశామని పార్లమెంటు సభ్యుడు శ్రీ మధు లిమాయే తమ సాక్ష్యంలో ఎక్కడా చెప్పలేదని, శ్రీ దఫ్తరీ అన్నారు. ఎన్నికల సంఘానికి వ్రాశామని మాత్రమే ఆయన చెప్పారన్నారు. శ్రీమతి గాంధికి శ్రీ లిమాయే వ్రసిన లేఖను ఆవె జవాబును దరఖాస్తుదారులు చాలా తర్వాత దశలో దాఖలు పర్చారని శ్రీ దఫ్తరీ పేర్కొన్నారు.

న్యాయమూర్తి పిత్రర్ : శ్రీమతి గాంధి

మిగతా 4 వ పేజీలో

పార్లమెంటులో సభ్యులకు యథేచ్ఛగా మాట్లాడే హక్కు

ఢిల్లీహైకోర్టు తీర్పు సుప్రీంకోర్టుచే ఖరారు

న్యూఢిల్లీ, మే 8

పార్లమెంట్‌లో ఎలాంటి ప్రకటన చేయడానికైనా సభ్యులకు పూర్తి హక్కు కలదని ఢిల్లీ హైకోర్టు యిచ్చిన తీర్పును సుప్రీంకోర్టు నేడు ఖాయం చేసింది

శ్రీ ఎస్. సంజీవరెడ్డి, మరి నలుగురు పార్లమెంట్ సభ్యులపై శ్రీ తేజాకీరను జైను, పూరీ శంకరుల మరి నలుగురు శిష్యులు దాఖలుచేసిన అప్పీలును సుప్రీం కోర్టు తోసివేసింది.

బొంబాయి, మే 8 : రిజర్వు బ్యాంక్ గవర్నర్ బి. ఎన్. అదార్కర్‌ను అంతర్జాతీయ ద్రవ్యనిధికి భారత్ గవర్నర్‌గా శ్రీ ఎస్. జగన్నాథ్ మే 4 తేదీన (1971 నుం.) నియమించడం జరిగింది.

ఢిల్లీలో పూరీ శంకరుల అరెస్టు

పార్లమెంటు ఎదుట నిషేధాజ్ఞలు ధిక్కరించినందుకు పోలీసుల చర్య

న్యూఢిలి, మే 8

పూరీ శంకరాచార్యను, మరి నలుగురు మఠ నాయకులను నేడిక్కడ పార్లమెంటు భవనంముందు పోలీసులు అరెస్టు చేశారు.

పార్లమెంటు భవనంప్రాంతంలో ఆమలులో ఉన్న నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు ఈ అరెస్టులు జరిగాయి.

గోవధకు వ్యతిరేకంగా అఖిలభారత గోరక్షా సమితి ప్రారంభించిన ఉద్యమాన్ని పురస్కరించడానికి శంకరాచార్య ప్రభృతులు ప్రయత్నించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించగా పోలీసులు అరెస్టుచేసి జైలుకు తీసుకు వెళ్లారు.

శ్రీ శంకరాచార్య గోరక్షా సమితి అధ్యక్షులు, గోవధను నిషేధిస్తూ పార్లమెంటు పక్క బిల్లును ఆమోదించేవరకు తమ ఉద్యమం కొనసాగగలదని శ్రీ శంకరాచార్య ప్రకటించారు.

కేంద్రప్రభుత్వం ఇచ్చిన హామీని పురస్కరించుకుని 1967 లో ఆందోళనను తాను విరమించానని కాని ఆ తర్వాత ఇంతవరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు గైకొనలేదని శ్రీ శంకరాచార్య చెప్పారు.

ప్రతి రోజు అయిదుగురు మఠ నాయకులు అరెస్టుకావడం ఆందోళనకార్యక్రమంలో భాగమని సమితి వర్గాలవారు తెలియజేశారు.

గోరక్షా సమితి 1966 ఏప్రిల్‌లో గోవధకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించింది. 1967 జూన్‌వరకు ఇది కొనసాగింది. 1966 నవంబరు 22 నుంచి 1967 జనవరి 31వ తేదీ వరకు శంకరాచార్య నిరాహారదీక్ష పూనారు.

గోవధ నిషేధం సమస్యను సమగ్రంగా పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించిన ఫలితంగా 1967 జూన్‌లో సమితి ఆందోళన విరమించబడింది. ప్రభుత్వ కమిటీనుంచి సమితి ప్రతినిధులు అతర్వాత ఉపసంహరించుకున్నారు.

న్యూఢిల్లీ, మే 8 జనసంఘ సభ్యులు శ్రీ డి. పి. త్యాగి, శ్రీ ఎస్. సి. గోయల్ నేడు లోక్‌సభలో పూరీశంకరాచార్యులు గోవధకు వ్యతిరేకంగా ప్రారంభించిన ఉద్యమం పురస్కరించుకుని గురించి ప్రస్తావించారు.

దేశం మొత్తం మీద గోవధను నిషేధిస్తూ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోనప్పుడు ఈ ఉద్యమం తీవ్ర రూపం దాల్చగలదని వారు హెచ్చరించారు.

ఈ సమస్య పై ప్రభుత్వం తక్షణమే ప్రకటన చేయాలని కోరారు. కాని అలాంటి దేమీ జరగలేదు.

కావలెను

3. ఎస్. సంస్కృత ఉన్నత పాఠశాల సాలూరు, శ్రీకాకుళం జిల్లా.

1970 జూన్ నెల నుంచి ఈ క్రింది ఉపాధ్యాయులు కావలెను. అన్ని ఖాళీలు శాశ్వత మైనవి. ప్రభుత్వ స్కేలు జీతములు.

1. ఒక బి.ఎస్.సి. బి.యిడి(మాథమాటిక్స్& సైన్సు)
2. ఒక గ్రేడు I సంస్కృతపండిట్, వ్యాకరణ విద్యాప్రవీణ.
3. ఒక గ్రేడు II సంస్కృతపండిట్, విద్యాప్రవీణ.
4. ఒకఫిజికల్ ట్రైనింగ్ఇన్స్ట్రక్టర్(గ్రేడు I తేది15.5.70 లోగా దరఖాస్తు చేయవలెను.

ఎన్. అప్పల రాజు, కరస్పాండెంట్.

మిలిటరి ఇంజినీర్ సర్వీసెస్

టెక్నికల్ బిల్డింగ్స్,VRDE పేజ్ I

అవడి ఎక్స్‌టర్నల్ ఎలెక్ట్రిఫికేషన్‌పనులకుగాన టెండర్లు జారీ చేయుటకు తేది15.5.70వ తరకు చీఫ్ ఇంజినీర్, సదర్న్‌జోన్, పోర్టు మెంట్ జార్జి, మద్రాసు—9 వారిచే దరఖాస్తులు స్వీకరించబడును. అంచనా విలువ రు.3-60 లక్షలు. ఇతర వివరములకు 6.5.70తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్‌నందు చూడవచ్చును. DAVP.683(92)70

గుల్లపూడి గ్రామ పంచాయతి టెండరు నోటీసు

(మాజీపిడు తాలూకా)

ఈ దిగువ ఉదహరించిన పని చేయుటకు గాను పిలువబడిన టెండరు సదరు గ్రామ పంచాయితి సర్పంచ్‌గారిచేగాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని 15.5.70 వ తేదీ సాయంత్రం గం. 4 ల వరకు తీసుకొనబడును. సదరు టెండరుదారుల సమక్షములో సాయంత్రం గం. 4.30 లకు తెరువబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని చేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పంచాయితి కార్యాలయ భవన నిర్మాణము. ఎస్టిమేటు మొత్తం రు. 16,000/— లు కట్టవలసిన ధరావత్తు రు. 800/— లు.

మందపాటి వెంకట్రామయ్య,
సర్పంచ్, గ్రామ పంచాయితీ.
గొల్లపూడి తేది 4—5—70

వీలునామా నోటీసు

We No. 2 of 1970

గుంటూరు జిల్లా నర్సారావుపేట తాలూకా జుమ్మలపాలెం గ్రామ కాపురస్తుడు, గుదె వెంకటప్పయ్యగారి, కుమార్డు రామయ్య తన తాలూకు పమునూరు గ్రామంలో వుండబడి స్థిరాస్తులో కొంత ఆస్తిని తన పెంపుడు కుమారుడైన వెంకటేశ్వర్లున్నూ, మరి కొంత ఆస్తిని తనభార్య అయిన సుబ్బమ్మ తన జీవితకాలం అనుభవించి ఆమె జీవితానంతరం సదరు సుబ్బమ్మకు చెందచేసిన ఆ ఆస్తి తన పెంపుడు కుమారుడు పైన చెప్పిన వెంకటేశ్వర్లు స్వాధీనపర్చుకొని, సర్వ హక్కులలో అనుభవించులాగున మొదలగు షరతులతో తే 19—12—1969 న ఒక వీలునామా వ్రాసినట్లున్నూ సదరు వీలునామా రిజిస్టరు చేయకుండా తే 23—12—69 న చని పోయినట్లున్నూ చెప్పుచూ అతని పెంపుడు కుమార్డైన గుదె వెంకటేశ్వర్లు సదరు వీలునామాను తేది 10—4—70న సాయంత్రము 4—5 గంటల మధ్య యీ ఆఫీసులో దాఖలు చేసి సదరు వీలునామాను ఉత్పత్తి గురించి విచారణ జరిపి, రిజిస్టరు చేయవలసినదిగా దరఖాస్తు చేసియున్నాడు. సదరు వీలునామా ఉత్పత్తిని గురించి ఈ ఆఫీసులో25—5—70 తేదీన పగలు 10—30 గంటలకు విచారణ ప్రారంభమగును. సదరు వీలునామా ఆక్షేపించు కక్షిదారులు సదరు వారయిదా నాటికి ఖుద్దున గాని లేక అధికారము పొందిన వకీలుద్వారా గాని ఈ ఆఫీసులో హాజరయి తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. పాక్షులకు సమనులు చేయించుకొన గోరు కక్షిదారులు వాయిదా తేదికి పదం రోజులు ముందుగా హాజరయి సమనులు చేయించుకొనవచ్చును.

సబ్‌రిజిస్ట్రారు ఆఫీసు చింకలపాలెం } (సం) సబ్‌రిజిస్ట్రార్ తేది 30—4—70

అనంతపురము మునిసిపాలిటి

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా 1965వ సం. ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘముల చట్టములోని (330) మరియు (332) సెక్షన్‌ల ననుసరించి 28—2—70 తేదిగల 423 తీర్మానములో అనంతపురము పురపాలకసంఘము వారు మునిసిపల్ శక్రటరి మరియు మునిసిపల్ ఇంజినీయరుగారు సూచించిన సవరణల మేరకు 6—1—68 తేదిగల పబ్లిక్ హెల్త్ చీఫ్ ఇంజినీయరు, హైదరాబాద్‌గారి రిటరు నెం. 34/73-55/68-2తో తంపిన వాటరు సప్లయి బైలాను అమలుపరచుటకు తీర్మానించియున్నారు. సదరి బైలాను ఆక్షేపణకు మరియు సలహాలు ఈప్రకటన తేదీ లాగాయతు 30 రోజులలో మునిసిపల్ ఆఫీసుకు చేరిన వాటిని పురపాలక సంఘము వారిచే పరిశీలింపబడి గలనకు తీసికొనబడును. తరువాత వచ్చిన వాటిని పరిశీలింపబడవు. అదిగల విషయములు, బైలాలు, ఆఫీసులో పని చేయువేళలలో మునిసిపల్ ఇంజినీయరుగారి కార్యాలయములో చూచుకొనవచ్చును.

(సం) డా॥ ఎస్. శ్రీహరిరావు,
మునిసిపల్ హెల్త్ ఆఫీసరు మరియు
శక్రటరి ఇన్‌ఛార్జ్.

ఎండోమెంట్సు శాఖ కమీషనరు వారి కార్యాలయము

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద

Notice Application No. C5/5145/70 dt. 23 4-70

1960 ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందూ రిలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్సు చట్టము 17 సెక్షను 74 1) నిబంధనక్రింద నోటీసు :

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా, ముక్తేశ్వరపురం గ్రామం, శ్రీ భవానీ ముక్తేశ్వర పరియు శ్రీ చెన్నకేశవస్వామి ఆలయముల వంశపారంపర్య ధర్మకర్త, ఈ క్రింది షెడ్యూలులో వివరించినట్టి యు. 287—08 (ముక్త్యాలవద్ద 258—08, దొండపాడువద్ద యు.—29—00)లు భూమిని తనభార్య పెట్టుటకు దరకాస్తు చేసియున్నారు. ఈ వ్యవహారములో ఆసక్తి ఉన్నవ్యక్తులు తమ ఆక్షేపణలు లేదా సలహాలను వ్రాతపూర్వకముగా తేది 31—5—70 లోగా ఈ కార్యాలయము పంపవలసినదిగా యిందు మూలముగా తెలియు జేయడమైనది.

ఈ పైవ్యవహారమును గూర్చి తేది 31—5—1970 హైదరాబాద్, నాంపల్లిలో గల కార్యాలయములో మధ్యాహ్నం 2 గంటలకు జాయింటు కమీషనరువారు విచారణ చేయుదురు. సదరు విచారణకు ఆసక్తి వున్నవారు హాజరై తమ వాదనకు సంబంధించి తగిన ఆధారములు చూపి వాదించుకొనవచ్చును.

విచారణకు హాజరు కానియెడల పరోక్షముగా తీర్మానించెదరు.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారము యొక్క తరహా : పాక్షు లేకుండా తనఖా.
(బి) ఆస్తిపై క్విట్‌రెంటు, గ్రౌండు రెంటు వగైరాల ద్వారా మదింపు చేయబడినరెవిన్యూ: రు. 532—62 పై.
(సి) ఉద్దేశించిన వ్యవహారములోని ఆస్తులకు సంబంధించిన లావాదేవీలు....ఎట్టి లావాదేవీలు లేవు.
(డి) ఆస్తులను తనఖా పెట్టుటకు ఉద్దేశించిన మొత్తము రు. 2,00,000 —
(ఇ) ఈ వ్యవహారములోని భూముల వివరములు.

గ్రామం	సర్వేనెం	విస్తీర్ణము యు. సెం.	సరిహద్దులు
ముక్త్యాల	2	15—00	తూర్పు: స.నెం. 68 శ్రీమతి వి.రత్నకుమారి వగైరా.పశ్చిమము: స.నెం. 1 శ్రీవి. చంద్రకుమార్ వగైరా. ఉత్తరం : జగ్గయ్యపేట రిజర్వుఫారెస్టు,దక్షిణము: శ్రీ వి.ఆర్.జి.కె.ఎం.ప్రసాదుకు చెందిన భూమి.
	3	14—02	తూర్పు: స.నెం.68 శ్రీమతి వి. రత్నకుమారివగైరా, పశ్చిమము: శ్రీ వి.చంద్రకుమార్ వగైరా., ఉత్తరము: శ్రీ వి.ఆర్.జి.కె. ఎం.ప్రసాద్‌కు చెందినభూమి. దక్షిణము : —డిటో—
	4	12—40	తూర్పు: స.నెం.68 శ్రీమతి వి.రత్నకుమారి; పశ్చిమము:స.నెం. 1శ్రీవి.చంద్రకుమార్;ఉత్తరము: శ్రీ వి.ఆర్. జి. కె. ఎం. ప్రసాద్ దక్షిణము : —డిటో—
	5	11—52	తూర్పు: స.నెం. 68 శ్రీమతి వి. రత్నకుమారి వగైరా; పశ్చిమము : శ్రీ వి. చంద్రకుమార్ వగైరా; ఉత్తరము: శ్రీ వి.ఆర్. జి.కె.ఎం. ప్రసాద్‌గారి భూమి. దక్షిణము : —డిటో—
	6	11—53	తూర్పు : శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ వగైరా; పశ్చిమము: శ్రీ వి. చంద్రకుమార్ వగైరా. ఉత్తరము:శ్రీవి.ఆర్.జి.కె.ఎం. ప్రసాద్ దక్షిణము:—డిటో—
	7	11—11	తూర్పు:శ్రీమతివి.రాజ్యలక్ష్మమ్మ వగైరా; పశ్చిమం : పాట రామయ్య వగైరా ఉత్తరము: శ్రీ వి. ఆర్. కె. ఎం. ప్రసాద్; దక్షిణము : —డిటో—
	8	6—72	తూర్పు : శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ వగైరా పశ్చిమము పాట కోటయ్య వగైరా; ఉత్తరము : శ్రీ వి. ఆర్. జి.కె.ఎం. ప్రసాద్, దక్షిణము: —డిటో—
	9	7—12	తూర్పు : శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మవగైరా. పశ్చిమము: కె. సోమయ్యవగైరా ఉత్తరము: శ్రీ వి. ఆర్. జి. కె.ఎం.ప్రసాద్ దక్షిణము : —డిటో—
	10	7—36	తూర్పు : శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ వగైరా పశ్చిమము : కే. సోమయ్యవగైరా ఉత్తరము: శ్రీ వి. ఆర్.జి.కె.ఎం. ప్రసాద్ దక్షిణము : —డిటో—
	13	5—36	తూర్పు : శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ వగైరా పశ్చిమము : లోటశేషయ్యవగైరా ఉత్తరము: శ్రీ వి. ఆర్.జి.కె.ఎం. ప్రసాద్ దక్షిణము —డిటో—
	14	6—80	తూర్పు : శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ వగైరా పశ్చిమము : ఉత్తరము, దక్షిణము: — శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్.
	15	3—94	తూర్పు : శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ వగైరా పశ్చిమము : లోటసుబ్బయ్య వగైరాల భూమి ఉత్తరము : దక్షిణము : శ్రీ వి. వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్
	16	3—56	తూర్పు: శ్రీమతి వి.రాజ్యలక్ష్మమ్మ వగైరా పశ్చిమము: ఉత్తరము, దక్షిణము : శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్.
	17	3—55	తూర్పు :శ్రీమతి వి.రాజ్యలక్ష్మమ్మ వగైరా. పశ్చిమము : శ్రీ ఎ. రామిరెడ్డి వగైరా. ఉత్తరము : దక్షిణము: శ్రీ వి.ఆర్. జి. కె. ఎం. ప్రసాద్.
	18	6—27	తూర్పు: శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మవగైరా. పశ్చిమము: శ్రీ ఎ. రామిరెడ్డి వగైరా. ఉత్తరము : శ్రీ వి. ఆర్. జి. కె.ఎం. ప్రసాద్. దక్షిణము : బండారు గోవయ్య.
	8 6	14—20	తూర్పు: వి.చంద్రకుమార్ వగైరా. పశ్చిమము: శ్రీమతి వి. రాజ్యలక్ష్మమ్మ వగైరా. ఉత్తరము: శ్రీ వి.ఆర్.జి.కె.ఎం. ప్రసాద్ వగైరా.దక్షిణము: రోడ్
	118	11—30	తూర్పు శ్రీమతి వి. రత్నకుమారి వగైరా పశ్చిమము: శ్రీ వి. చంద్రకుమార్ వగైరా. ఉత్తరము శ్రీమతి వి. రత్నకుమారి వగైరా. దక్షిణము : శ్రీ వి. ఆర్. జి. కె. ఎం. ప్రసాద్.
	119	11—84	తూర్పు: శ్రీమతి వి.రత్నకుమారి వగైరా. పశ్చిమము : శ్రీ వి.చంద్రకుమార్ వగైరా. ఉత్తరం : శ్రీ చంద్రకుమార్ వగైరా. దక్షిణము: కృష్ణానది.
	124	16—20	తూర్పు :శ్రీమతి వి.రత్నకుమారి వగైరా. పశ్చిమము : శ్రీ వి.ఆర్. జి. కె. ఎం. ప్రసాద్. ఉత్తరము: —డిటో— మరియు శ్రీ వి. చంద్రకుమార్‌వగైరా. దక్షిణము: శ్రీమతి వి.రత్నకుమారి వగైరా.
	126	19—68	తూర్పు: శ్రీ వి.చంద్రకుమార్ వగైరా. పశ్చిమము: —డిటో— ఉత్తరము : కుమారి వి. రమా కుమారి వగైరా. దక్షిణము: శ్రీ వి ఆర్ జి. కె. ఎం.ప్రసాద్
	130	9—29	తూర్పు : శ్రీ వి.చంద్రకుమార్ వగైరా, పశ్చిమము రోడ్డు. ఉత్తరము : కుమారి వి. రమా కుమారి వగైరా. దక్షిణము: శ్రీమతి వి. రత్నకుమారి వగైరా.
	149	25—20	తూర్పు: శ్రీ చెన్నకేశవస్వామివారు పశ్చిమము : శ్రీమతి వి. రత్నకుమారి వగైరా. ఉత్తరము : శ్రీమతి వి. రత్నకుమారి వగైరా. దక్షిణము: కృష్ణానది.
	150	25—11	తూర్పు : కుమారి వి. ఉమా కుమారి వగైరా. పశ్చిమము :శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామివారు. ఉత్తరము : కుమారి వి. ఉమా కుమారి వగైరా. దక్షిణము : కృష్ణానది.
దొండపాడు	404	10—06	తూర్పు: జక్కి దేవులు వగైరా పశ్చిమము: మధిరి రంగారెడ్డి వగైరా. ఉత్తరము: చింతకుంట్ల వెంకటనారాయణరెడ్డి వగైరా దక్షిణము:శ్రీముక్తేశ్వరస్వామివారి
	405	6—30	పశ్చిమము: జక్కి దేవులువగైరా. తూర్పు : శ్రీ ముక్తేశ్వరస్వామివారు. ఉత్తరము: శ్రీ దేవగణాధిపతిస్వామివారు. దక్షిణము : దేవసెట్టి వెంకట సరసయ్యవగైరా
	404/1	0—26	తూర్పు: జక్కిదేవులు వగైరా. పశ్చిమము : మధిరి రంగారెడ్డి వగైరా. ఉత్తరము: చింతకుంట్ల నారాయణరెడ్డి వగైరా. దక్షిణము:శ్రీముక్తేశ్వరస్వామివారు
	406	12—39	తూర్పు: జక్కి దేవులువగైరా. పశ్చిమము: దేవరసెట్టి వెంకట సరసయ్య వగైరా. దక్షిణము కొండా వెంకటరెడ్డి, గరిమె వెంకట సరసింహం ఉత్తరము: శ్రీ ముక్తేశ్వరస్వామివారు.

(జాయింటు కమీషనరు వారి ఉత్తర్వులతో)

(సం.) కె. గోపాలన్,
పర్సనల్ అసిస్టెంట్ II

EDUCATIONAL

Account Test-Andhra Pradesh For Special & Departmental Tests - Summaries & Previous Years Questions/Answers Available. Prospectus free Apply to: Account Test Institute, Egmore, Madras-8.

అడ్రస్ మార్పు

అమ్మన్ & కంపెనీ "ఖిలా" ఫర్నీచర్ వర్తకులు జనరల్ స్టోర్స్ రోడ్‌నందున్న తమ బ్రాంచిని తేది 11—5—70 నుండి ఇంకా విశాలంగాను, చక్కని కేంద్రం గాను ఉంటూ ఆనంద్ థియేటర్‌నకు ఎదురుగా (ఇటీవల వెనర్స్ వల్కన్ లావల్ వారిచే ఖాళీ చేయనబడినది) యుండు "మోహన్ మాన్షన్స్" 38— సి, మవుంట్‌రోడ్,మద్రాసు— 6 నందలి షో రూమునకు మార్చుచున్నామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నారు.

దక్షిణ రైల్వే

మద్రాసు మరియు షోరనూర్‌లమధ్య వేసవి శలవులందు ప్రత్యేక రైళ్ళు నడుపుట

మద్రాస్ మరియు షోరనూర్‌లమధ్య వేసవిశలవుల ప్రయాణికుల రద్దీ తగ్గించుటకై "మద్రాస్—షోరనూర్ సమ్మర్ స్పెషల్స్". అను పేరుతో, యీ క్రింద వివరించబడిన వేళల ప్రకారము ప్రత్యేక రైళ్ళు నడుపబడును.

1. ఈ ప్రత్యేక రైళ్ల ప్రయాణపు వేళలు యీ క్రింద తెలిపిన ప్రకారముండగలవు

మద్రాసు—షోరనూరు 9 మే 1970			షోరనూరు—మద్రాస్ 10 మే 1970	
9—5—70	16.40	పోక మద్రాస్ సెంట్రల్	రాక 4.30	11—5—70
10—5—70	6.30	రాక షోరనూర్	పోక 14.00	10—5—70

2. ఈ ప్రత్యేక రైళ్లు అరక్కోణం, కాట్పాడి, జాలార్పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూరు, కోయంబత్తూరు, పొదనూర్, ఒలవక్కోట, ఒట్టపాలెం మరియు షోరనూర్ స్టేషనులందు నిలుచును.

3. ఈ రైళ్లలో మొదటి మరియు మూడవ తరగతుల వసతులు, రిజర్వుచేయబడును.

4. మొదటి తరగతి రిజర్వేషనులు ప్రస్తుతపు ఉత్తర్వుల ప్రకారము చేయబడును.

5. ఈ ప్రత్యేక రైళ్లలో డైనింగ్‌కారు వుండదు. అయినప్పటికిన్నీ, దారి మధ్య ఈ స్టేషనులందు కేటరింగ్ వసతులు కలిగించుటకై తగిన ఏర్పాట్లు చేయబడగలవు.

6. ఈ ప్రత్యేక రైళ్ల ప్రయాణములకు మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్ల రిజర్వేషనులు చేయబడును.

7. ఈ ప్రత్యేక రైళ్ల గార్డువద్ద కంప్లైయింట్ల పుస్తకములు అభించును.

8. ఇతర వివరములు, యింకేమైనా కావలసియుండిన, వాని మద్రాస్ మరియు ఒలవక్కోటనందలి డివిజనల్ సూపరింటెండెంటు ఆఫీసు నందియు, మరియు ఈ ప్రత్యేక రైళ్ల మార్గమునందలి స్టేషను స్టేషన్ మాస్టర్ల నందియూ పొందవచ్చును.

మద్రాసు—3, 5-5-1970 } చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంటు.

ఖాదిల్కర్ చెప్పిన మాట ప్రస్తావన

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మే 8: ఒక వ్యక్తి విదేశ రాజకీయ భావాలనుంచి ఉత్తేజం పొందడానికి ఎలాంటి అభ్యంతరం వుండరాదని సహాయ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ చేసిన వ్యాఖ్యపై చెలరేగిన వివాదం, నిన్న కొత్తకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశంలో కూడా తలఎత్తింది.

నానాటికి పెరుగుతున్న నక్సలైట్ల కార్యకలాపాల దృష్ట్యా రాజ్యసభలో మంత్రి చేసిన ఈ వ్యాఖ్యకు చౌధురి రణదీర్‌సింగ్ తీవ్ర అభ్యంతరాన్ని తెలుపుతూ ఇది పార్టీలో గందరగోళాన్ని సృష్టించినదన్నారు.

భారతదేశంపై దాడి చేసిన చైనా దేశనాయకుడుమావోసేటుంగ్ వంటి వ్యక్తుల నుంచి ఉత్తేజం పొందాలనే దోరణిలో పార్టీ సభ్యులొకరు ఆలోచించడం ఆశ్చర్యకరమని ఆయన అన్నారు. సభలో కొందరుసభ్యులు శ్రీ ఖాదిల్కార్‌ను బలపరచడం మరీ హీనమని అన్నారు.

శ్రీ సింగ్ అభిప్రాయాన్ని కొందరుసభ్యులు బలపరిచారు. శ్రీ కృష్ణకాంత్ మాట్లాడుతూ రికార్డులను పరిశీలించి, అభ్యంతరకరమైన అంశాలు వుంటే తొలగించగలమని సభాధ్యక్షులు హామీ ఇచ్చారని తెలిపారు.

శ్రీ ఖాదిల్కర్ అభ్యంతరకరమైన సంగతులు చెప్పి వుంటారని తాను అనుకోవడం లేదని అయినా తాను ఆయన చెప్పిన అంశాలను గురించి పరిశీలించగలనని కార్యవర్గ సమావేశానికి అధ్యక్షతవహించిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి హామీ ఇచ్చారు.

లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లును విజయవంతంగా ప్రవేశపెట్టినందుకు కార్యవర్గం ప్రధానిని అభినందించింది. పార్టీ ప్రధాన సచేతక్ శ్రీ శ. రఘురామయ్య కృషిని కూడా కార్యవర్గం ప్రశంసించింది.

మైసూరు రాష్ట్ర శాసన సభకు జరిగిన మూడు ఉప ఎన్నికలలో పార్టీకి ఘన విజయం సాధించడంలో కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు మైసూరు కొత్త కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దేవరాజఉరసు ప్రభృతులు చేసిన కృషిని కూడా ప్రధాని కార్యవర్గంలోనిఇతర సభ్యులు కొనియాడారు.

పెట్టుబడులకు సంబంధించిన లావాదేవీలలో వచ్చే లాభాలపై పన్ను సమస్యను పునఃపరిశీలించవలసిందిగా శ్రీ రణదీర్‌సింగ్ ప్రధానిని కోరారు. ఈ పన్ను లక్షకు పైగా వున్న పట్టాలకే వర్తింపజేయాలని కూడా ఆయన సూచించారు.

చిన్న రైతుల ఇబ్బందులను తగ్గించడానికి ఏమి చర్యలుతీసుకొంటే బాగుంటుందో ఆలోచించగలని ప్రధాని హామీ ఇచ్చారు. పట్టాదారుల అన్నులపై గరిష్ఠ పరిమితి విధింపు సమస్య పై రాష్ట్రాలతో సంప్రతిస్తున్నామన్నారు. ఆర్థిక ఇబ్బందుల మూలంగా కొన్ని సంవత్సరాలుగా పని చేయకుండావున్న పార్టీల లోని పరిశోధక విభాగాన్ని పునరుద్ధరించాలని కార్యవర్గం నిర్ణయించింది.

పార్టీ వ్యవహారాల గురించి చర్చించడానికి కార్యవర్గంప్రత్యేక సమావేశం జరగాలన్న శ్రీ కృష్ణ కాంత్ చేసినసూచన అంగీకరించబడింది.

చందా రేటును పెంచాలన్న ప్రతిపాదన కార్యదర్శి శ్రీ బి. శంకరానందకు, కోశాధికారి శ్రీ ఎస్. ఆర్.దయానికి మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. పార్టీ కార్యాలయ సిబ్బందిని తగ్గించాలని శ్రీ దామోదరన్ వద్దని శ్రీ శంకరానంద ప్రభృతులు పట్టుబట్టారు.

మే 18న రాజభరణాల్ల రద్దు బిల్లు లోక్‌సభలో ప్రతిపాదన

ప్రత్యేక హక్కుల రద్దుపై వేరే శాసనం

న్యూఢిల్లీ, మే 8 : మాజీ సంస్థానాధీశుల భరణాల రద్దు బిల్లు లోక్ సభలో మే 18వ ప్రవేశ పెట్టగలరని తెలియ వచ్చింది. మే 20వ లోక్‌సభ వాయిదా పడనున్నది.

మాజీ సంస్థానాధీశుల ప్రత్యేక హక్కుల రద్దుకు వేరే శాసనం అవసరమని భావించబడింది కాని, ఈ బిల్లు ఇంకా తయారుకాలేదు. ఈ బిల్లును బడ్జెట్ సమావేశంలో గాని లేదా పార్లమెంటు వర్షాకాల సమావేశం ఆరంభంలో కాని ప్రవేశ పెట్టవచ్చు.

ఈ బిల్లును సుప్రీం కోర్టుకు నివేదించాలన్న సమస్యను ప్రభుత్వం పరిశీలించింది కాని ఆ విధంగా పంప నవసరలేదని మొత్తం మీద అభిప్రాయం వ్యక్తమయింది.

రాజ్యాంగంలోని 143 వ అధికరణం కింద ఈ విషయాన్ని సుప్రీం కోర్టు అభిప్రాయానికి నివేదించాలని కోరుతూ మాజీ సంస్థానాధీశుల సంఘం రాష్ట్రపతికి ఒక విజ్ఞప్తి సమర్పించింది.

రాజభరణాల సమస్యపై నిన్న వివిధస్థాయిలలో చర్చ జరిగింది.

మాజీ సంస్థానాధీశుల ప్రతినిధి ధరంగధర మహారాజ నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

ఈ సమస్యపై ప్రభుత్వంతో చర్చించడానికి మాజీ సంస్థానాధీశులు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పినట్టు తెలుస్తున్నది.

మాజీ సంస్థానాధీశులు, ప్రభుత్వ ప్రతినిధులు మధ్య చర్చలు జరిగే వరకు బిల్లు ప్రతిపాదన వాయిదా వేస్తే సమగ్రమైన చర్చకు వీలు కలుగుతుందని కూడా ఆయన కోరినట్టు తెలుస్తున్నది.

నేడు లోక్ సభలోను, రాజ్యసభలోను మాజీ సంస్థానాధీశుల భరణాలు, హక్కుల రద్దును కోరుతూ రెండు అనధికార తీర్మానాలు ప్రతిపాదనకు వచ్చినపుడు, ప్రభుత్వం అవలంబించవలసిన వైఖరిని గురించి పరిశీలించేందుకు కేంద్రమంత్రి వర్గానికి చెందిన ఆంతరంగిక వ్యవహారాల సంఘం నిన్న లాంఛనప్రాయంగా సమావేశం కావలసి ఉన్నది.

భరణాల రద్దుపై లోక్‌సభలో జార్జి ఫెర్నాండెజ్ బిల్లు, రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా బిల్లు నేడు పరిశీలనకు రానున్నవి.

శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీ స్వరణ్‌సింగ్‌లు వగరంలో లేనందున ఈ ఆంతరంగిక వ్యవహారాల సంఘం నిన్న లాంఛనప్రాయంగానైనా సమావేశం కాలేక పోయింది.

కాని సాయంత్రం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దేశీయాంగమంత్రి శ్రీ చవాన్; న్యాయశాఖా మంత్రి గోవిందమీనన్‌తో సహా కొందరు సీనియర్ సహచరులతో సమావేశం జరిపారు.

కేంద్ర మంత్రి వర్గం కూడా నిన్న సమావేశమయింది కాని, రాజభరణాల సమస్యపై ఏమీ చర్చ జరగలేదు. మామూలు వ్యవహారాలను మంత్రివర్గం పరిశీలించింది.

రాజభరణాల రద్దుకు ఉద్దేశించిన బిల్లు చాలా స్వల్పమైనదని తెలుస్తున్నది. రాజ్యాంగంలోని 291, 362, 366 (22) అధికరణాల రద్దును అది కోరుతున్నది. ఈ అధికరణాలన్ని రాజభరణాలు, సంస్థానాధీశులు, వారి హక్కులకు సంబంధించినవి.

మాజీ సంస్థానాధీశుల గుర్తింపు రద్దును కూడా ఈ బిల్లు కోరుతున్నది.

ప్రస్తుతం తలపెట్టిన వద్దతి ప్రకారం బిల్లుపై రాష్ట్రపతి తన ఆమోదముద్ర వేయగానే, వారికి ఇచ్చిన గుర్తింపు ఉపసంహరిస్తున్నట్టు తెలియజేస్తూ మాజీ సంస్థానాధీశులకు రాష్ట్రపతి లేఖ వ్రాస్తారు.

ఈ విషయమై అటార్నీ జనరల్ న్యాయశాఖా మంత్రి శ్రీ గోవిందమీనన్‌తో చర్చించినట్టు తెలుస్తున్నది.

ఈ బిల్లు శాసన బద్ధం కాగానే నిర్ణీత కాలంలో వారికి చెల్లించే పరిహారాన్ని గురించి కూడా రాష్ట్రపతి మాజీ సంస్థానాధీశులకు సూచిస్తారు. సంస్థానాధీశులు, లేక వారి ప్రతినిధులతో చర్చల అనంతరం ఈ పరిహారం మొత్తం నిర్ణయిస్తారు.

చవాన్ లేఖ [illegible] పాఠం

న్యూఢిల్లీ, మే 8: నిన్న జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల దృష్ట్యా ఉంటుంది పార్లమెంటు వర్తమాన సమావేశంలో రాజభరణాలు, మరుపాయాల రద్దు బిల్లును ప్రవేశపెట్టి ప్రభుత్వం నిర్ణయించినట్టు మాజీ సంస్థానాధీశులకు ఒక లేఖలో [illegible] మంత్రి శ్రీ వై. బి. చవాన్ [illegible] రాజభరణాలు పొందుతున్న వారందరికీ మే నాలుగున లేఖ పంపారు. దాని నిన్న [illegible] కలకు విడుదల చేశారు.

మాజీ సంస్థానాధీశుల భరణాలు మరుపాయాలను రద్దు గావించాలని రాజ్యసభకూడా ఆమోదించిన తీర్మానానికి సంబంధించిన వార్తలను వారుచూచే ఉంటారని శ్రీ చవాన్ ఆ లేఖలో పేర్కొన్నారు.

పార్లమెంటులో కూడా అలాంటి అభిప్రాయంలోనే వ్యక్త పరచడం జరిగింది. రాజభరణాల రద్దు విషయం ఫిబ్రవరి 20వ రాష్ట్రపతి ప్రసంగంలో కూడా ప్రస్తావించారు. ఈ నిర్ణయం తీసుకుంటున్న పరిస్థితులను అనగాహన చేసుకోవలసిందిగా మాజీ సంస్థానాధీశులకు శ్రీ చవాను విజ్ఞప్తి చేశారు. రద్దుకు సంబంధించిన వ్యవహారంలో వారి సహకారాన్ని ఆయన అర్థించారు.

తూర్పు పాకిస్తానీ అల్పసంఖ్యాక వర్గాల దుస్థితి

యుద్ధం ద్వారా తప్ప ఇతరత్రా తొలగించలేమని మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 8: పాకిస్తాన్‌చేత క్రమబద్ధంగా తొలగించబడుతున్న, పిండివేయబడుతున్న, తూర్పు పాకిస్తానీ అల్ప సంఖ్యాక వర్గాల ఇబ్బందులను తగ్గించడానికి భారతదేశం "యుద్ధంద్వారా తప్పఇతరత్రా సహాయపడజాలదని ప్రభుత్వ ప్రతినిధి నిన్న లోక్‌సభకు తెలియజేశారు.

తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకవర్గాల పట్ల పాకిస్తాన్ సైఖరి దక్షిణాఫ్రికా అనుసరిస్తున్న జాతి వివక్ష విధానం కంటే ఏమీ మెరుగుగా లేదని విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌నుంచి భారత్‌కు ఇటీవల 50 వేల మంది అల్పసంఖ్యాక వర్గాల వారు తరలి వచ్చారన్న వార్త పై వచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా శ్రీ సింగ్ పై ప్రకటన చేశారు.

రాజ్యసభలో కూడా ఇలాంటి తీర్మానంపై చర్చ జరిగింది.

తూర్పు పాకిస్తాన్ నుంచి భారత దేశానికి వలస వచ్చే వారి సంఖ్య గత కొద్ది నెలల్లో పెరిగిందని, విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ ఒప్పుకొన్నారు.

ఆస్థిర పరిస్థితులు,ఆర్థిక దుస్థితి విషయంలో కూడిన ఆదరణ మొదలైనవి ఇందుకుకారణమని ఆయన అన్నారు.

లోక్ సభలో శ్రీ సురేంద్రపాల్‌సింగ్ మాట్లాడుతూ తూర్పుపాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాక వర్గాల పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు మిత్ర రాజ్యాలకు తెలియ పరచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. ము

విద్యాసంస్థల అధిపతులతో నిక్సన్ చర్చలు

విద్యార్థులపై పోలీస్ దాడులు జరుగకుండా చూడగలనని అధ్యక్షుని హామీ

న్యూఢిల్లీ, మే 8 –

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఎనిమిది యూనివర్శిటీల అధికారులతో నిన్న చర్చలు జరిపారు.

ఆగ్నేయాసియాలో నిక్సన్ తీసుకుంటున్న విధానాలకు వ్యతిరేకంగా అమెరికా అంతటా విద్యార్థులు సమ్మెలు, ప్రదర్శనలు జరుపుతున్నారు. నిక్సన్ ప్రభుత్వంలోని మంత్రులు, అధికారులుకూడా అధ్యక్షుని చర్యలను నిశితంగా విమర్శిస్తున్నారు.

నిక్సన్‌తో చర్చల అనంతరం హార్వర్డ్ యూనివర్శిటీ అధ్యక్షుడు శ్రీ నథాన్‌ప్యూసే పత్రికలవారితో మాట్లాడుతూ విద్యార్థులపై ప్రభుత్వాధికారుల దాడులు విరమించబడతాయని తనకు హామీ ఇచ్చారని తెలియజేశారు.

శ్రీ నిక్సన్ నేడు టెలివిజన్ ప్రత్యేక గోష్ఠిలో మాట్లాడతారు. యువకులను విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడతారని, కాని ఆగ్నేయాసియాలో తన విధానాలను మార్చుకుంటానని చెప్పగల సూచనలు ఎక్కడా లేవని పరిశీలకులు తెలియజేశారు.

కాని నిక్సన్ విధానాలవల్ల కోపోద్రిక్తులైన వేలాది విద్యార్థులు పిన్ను వాషింగ్టన్ చేరుకున్నారు. నిరసిస్తూ ధిక్కరించి వేలాది విద్యార్థులు, యువకులు రేపు వైట్ హౌస్ వద్ద బ్రహ్మాండమైన ప్రదర్శన జరుపనున్నారు.

కంబోడియాలో అమెరికా సైన్యాలు ప్రజలందరినీ మూకుమ్మడిగా కాల్చి చంపి వేస్తున్నవని అమెరికా విలేకరులు ప్రతిరోజు ఇక్కడకు వార్తలు పంపుతున్నారు.

స్టీల్ పట్టణాన్ని భస్మీపటలం చేసి, ప్రజలందరినీ మూకుమ్మడిగా హత్య చేసిన వార్తలను 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక నిన్న ఉదయం రెండవ సంపాదకీయంలో వివరంగా ప్రచురించింది. ఈ వార్తలను ఉన్నదున్నట్లుగా ప్రచురించి ఇంతకంటే సంపాదకీయం వేరే వ్రాయనవసరంలేదని ఆ సంపాదకీయంలో వ్రాయబడి ఉన్నది.

విద్యార్థులు, యువకులు రేపు వైట్ హౌస్ ముందు జరుప తలపెట్టిన ప్రదర్శనను యుద్ధ వ్యతిరేక నాయకులు ప్రోత్సహిస్తున్నారు.

సమితిలో ప్రస్తావనకు బ్రిటన్ యత్నం

న్యూయార్క్, మే 8 : ఇండో–చైనా యుద్ధంలో సంప్రతింపుల ద్వారా పరిష్కారాన్ని సాధించడానికి గల సాధ్యమైన అన్ని మార్గాలను బ్రిటన్ శ్రద్ధగా అన్వేషిస్తున్నదనీ ఈ సమస్యను ఐక్యరాజ్య సమితికి తీసుకువెళ్లాలని కూడా ఆలోచిస్తున్నదని అభిజ్ఞవర్గాలవారు నిన్న ఇక్కడ చెప్పారు.

సమితిలో బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ కార్డన్ బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టీవార్ట్‌లో ఇండో–చైనా సమస్యపై నిరంతరం సంప్రతింపులు జరుపుతున్నారు.

ఇండో–చైనాకు సమితి ద్వారా పరిష్కారం సముచితంగా వుండవచ్చునని స్టీవార్ట్ బ్రిటిష్ కామన్సు సభలో ఇటీవల మాట్లాడగా చెప్పారు.

ఇండో–చైనా సమస్యపై చర్చకు సమితి సర్వ ప్రతినిధి సభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి విషయంపై అవకాశాలు పరిశీలించడం బడగలదని అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

అమెరికా వ్యతిరేక ప్రదర్శన

హైదరాబాద్‌లో సంస్కృతి కేంద్రంపై దాడి : చిత్రపటం దహనం

హైదరాబాదు, మే 8 : ఇక్కడి అమెరికా సాంస్కృతి కేంద్రంపై కొంత మంది యువక ప్రదర్శకులు నిన్న సాయంత్రం రాళ్లు రువ్వి కిటికీ అద్దాలు పగులగొట్టారు. లైబ్రరీలో గల నిక్సన్ చిత్రపటాన్ని కొన్ని పుస్తకాలను తగులబెట్టారు.

అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అన్న అట్టలు వారు ధరించారు. సమాచారం అందిన వెంటనే అక్కడకు హుటాహుటిని చేరిన పోలీసులను చూచి వారు పలాయనం చిత్తగించారు.

కంబోడియాలో అమెరికా జోక్యానికి నిరసనగా యీ ప్రదర్శన జరిగిందని భావిస్తున్నారు.

కేంద్రం సమీపంలో 15 మంది ప్రదర్శకులు చేరారు. ఒక్కుమ్మడిగా వాళ్లు రాళ్లు రువ్వడం ప్రారంభించారని లైబ్రేరియన్ పేర్కొన్నారు. వెంటనే ఆయన ముఖద్వారాలు మూసివేశారు. అయితే ప్రదర్శకులు కిటికీ అద్దాలు పగుల గొట్టారు. వాటి నుండి కొందరు ప్రవేశించారు. ఒకరి చేతిలో మండుతున్న దీపం కూడా ఉంది.

హర్యానా లాటరీ

చండీఘర్, మే 8 : ఈ ఉదయం జరిగిన హర్యానా లాటరీ డ్రాలో మొదటి బహుమతి 3 లక్షలు ఒ. 34000 నంబరుగల టికెట్‌కు అంటించి, రెండో బహుమతి 50,000 ఒ. 075660 నెంబరుగల టికెట్‌కు మూడవ బహుమతి 10వేలు సి. 037599 నెంబరుగల టికెట్‌కు అంటించాయి.

అహారధాన్యాల దిగుమతి

ఈ ఏడాది కొనసాగింపు

న్యూఢిల్లీ, మే 8 : ఈ ఏడాది కూడా ఆహార ధాన్యాల దిగుమతులు కొనసాగుతాయని ఆహార శాఖ సహాయ మంత్రి శ్రీ పి. పి. షిండే నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ చిట్టాబాను అడిగిన ప్రశ్నకు సమాధానమివ్వటమా మంత్రి మైనియం తెలిపారు.

1970–71 సంవత్సరానికి ఆహార ధాన్యాల దిగుమతుల ఇప్పటి అంచనాలను బట్టి 40 లక్షల టన్నుల మేరకు వుండగలదని మంత్రి సూచించారు.

ఆసుపత్రినుంచి కరుణానిధి విడుదల

మద్రాసు, మే 8 : ఏప్రిల్ 20 నుంచి ఇక్కడ వేత్త వైద్యశాలలో వేత్త చికిత్స పొందుతున్న తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని ఈ ఉదయం ఆసుపత్రినుంచి విడుదల చేశారు. ఏప్రిల్ 28వ తేదీన ఎడమ కంటికి శస్త్ర చికిత్స కూడా చేశారు.

నెలరోజులపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని కరుణానిధికి వైద్యులు సలహా ఇచ్చారు.

ఈ 15 రోజులుగా తనకు చికిత్స చేసిన వైద్య బృందానికి ముఖ్యమంత్రి కరుణానిధి కృతజ్ఞత తెలుపుకున్నారని ముఖ్యమంత్రి ఇంటి నుంచి ఒక ప్రకటన వెలువడింది.

కెప్టెన్ రాజుకు ఉస్మానియాలో చికిత్స

హైదరాబాద్ జంటహత్యల కేసులో అనుమానితుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8 హైదరాబాద్ జంట హత్యల కేసులో ప్రధాన అనుమానితుడైన కెప్టెన్ కె. ఎన్. రాజు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మొదటి అంతస్తునుంచి క్రిందికి దూకినందున ఆయనను అర్ధరాత్రిలో చేర్చడంవల్ల ఆయనను పరీక్షించడం 20 రోజుల వరకు వాయిదా వేయబడినట్లయింది.

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ సాధారణంగా చలారిద్దిగా వుంటుంది.

30 సంవత్సరాల వయస్సుగల ఈ సైనిక డాక్టర్‌కు ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయబడుతున్నది. ఆయన మొదటి రెండూ విరిగాయి. తలకు గాయాలు తగిలాయి. ఆయన ప్రమాద పరిస్థితిని దాటినప్పటికీ కనీసం రెండు రోజుల పాటు ఆయన ఆసుపత్రిలో వుండాలని ఆసుపత్రి అధికారులు తెలిపారు.

దాదాపు 25 అడుగుల ఎత్తు వున్న సిటీ క్రైమ్ స్టేషన్ మొదటి అంతస్తునుంచి కెప్టెన్ రాజు దూకంగానే ఆయనను వెంటనే ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లడంజరిగింది. ఆర్థోపెడిక్ సర్జను డాక్టర్ ధర్మారావు, న్యూరో సర్జన్ డాక్టర్ దయానందరావుఆయనకు చికిత్సచేస్తున్నారు.

కెప్టెన్ రాజును జనరల్ వార్డులో మిగతా రోగులందరితో కలిపి వుంచడం జరిగింది. ఇద్దరు సాయుధ పోలీసులు కాపలా వున్నారని ఆసుపత్రి అధికారులు తెలిపారు.

నగర క్రైమ్‌స్టేషను మొదటి అంతస్తునుంచి కెప్టెను రాజు క్రిందికి దూకడానికి ముందు సికింద్రాబాద్ ఆయువు నగర మేజిస్ట్రేటు ఆయనను 10 రోజులు పోలీసు కస్టడీలో వుంచాలని ఉత్తర్వు చేశారు.

కెప్టెన్ రాజును అస్సాం, సరిహద్దు ప్రాంతాల నుంచి, ఆయన భార్య విలియన్‌లాంగ్, 14 నూపాల వయసు గల ఆడ పిల్లల హత్యకు సంబంధించి దర్యాప్తు నిమిత్తం హైదరాబాద్ తీసుకు రావడం జరిగింది.

పశ్చిమ బెంగాల్‌లో విద్యార్థులు అశాంతి

ప్రత్యేకమయిన సమస్యగా లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 8 : పశ్చిమ బెంగాల్‌లోని వివిధ విశ్వవిద్యాలయాలలో ఇటీవల జరిగిన సమ్మెలు, ఉద్రేకాలు కార్యకలాపాలు విద్యార్థులలో అశాంతి సమస్యలో భాగం కాదని ఇది ప్రత్యేకమయిన సమస్య అని హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఈ సమస్యను ఆ దృష్టితోనే పరిశీలించి పరిష్కరించవలసి వున్నదని ఆయన అన్నారు.

విద్యార్థుల కార్యకలాపాల మూలంగా ఏర్పడిన శాంతి, భద్రతల పరిస్థితిని నెరుల్కొనడానికి తీసుకోదగు చర్యలను పరిశీలించేందుకు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుతోను విశ్వవిద్యాలయాల విభాగాల సంఘం అధ్యక్షునితోను వచ్చే వారంలో సంప్రతించగలనని ఆయన ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్‌లో ఉగ్రవాద విద్యార్థి కార్యకలాపాల తీరు తెన్నులు పట్ల సభలో కమ్యూనిస్టులు మినహా మిగిలిన వారందరూ ఆందోళన వెలిబుచ్చారు.

తమ కడుపుకు విఘ్నం కలగడం ఇష్టం లేని అసంఖ్యాకులైన విద్యార్థులకు ఉగ్రవాద విద్యార్థుల కార్యకలాపాలకు వ్యతిరేకంగా సమీకృతం కావడానికి వీలు కల్పించాలని శ్రీ కె. ఎల్. గుప్తా, శ్రీ సమర్‌గుహలు సూచించగా ప్రభుత్వం అలా చేయజాలదని, , చేయకూడదని శ్రీ చవాన్ అన్నారు. ప్రభుత్వ మార్పుల వల్ల ఏమీ లాభం ఉండదన్నారు.

విశ్వవిద్యాలయాల వ్యవహారాలలో జోక్యం చేసుకోవలదని రాజకీయ పక్షాలకు సలహా ఇచ్చే స్థితిలో తాను లేనని, తాను ఆ స్థితిలో వున్నట్లు సభ్యుడు భావిస్తే అప్పుడుండా రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేయగలనని అన్నారు. శ్రీ లోబో ప్రభు ప్రశ్నకు శ్రీ చవాన్ సమాధానమిస్తూ పార్లమెంటులోని వివిధ పార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పై వ్యవహారం గురించి చర్చించాలన్న ఉద్దేశాన్ని విద్యామంత్రి ఇదివరకే వ్యక్తం చేశారని చెప్పారు.

శ్రీయుతులు రాజారాయ్, ఎస్. ఎం. బెనర్జీ, శ్రీమతి ఇలాపాల్ చౌదరి ప్రభృతులు ప్రశ్నలకు దేశీయాంగమంత్రి సమాధానమిస్తూ ఇదివరకటి పద్ధతి ప్రకారం విద్యా సంస్థల అభ్యర్థించినప్పుడే పోలీసులు విద్యా సంస్థలలో ప్రవేశించవలసి వుండేదని కాని, జాదవ్ పూర్, బర్ద్వాన్, నదియా పూర్‌లలో జరిగిన సంఘటనల దృష్ట్యా పోలీసులను విద్యా సంస్థల బయట వుంచి , అవసరమయినప్పుడు పిలవాలని ఇప్పుడు నిర్ణయించామని దీనివల్ల కాలం వృథా కాదని చెప్పారు.

—:o:—

కాచిగూడా రైల్వే కాలనీ

హైదరాబాద్, మే 7 : కాచిగూడా రైల్వే కాలనీ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం యిటీవల జరిగింది. అధ్యక్షులు శ్రీ హెచ్. సి. శ్రీవాస్తవ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎస్. సీతారామరావు వార్షిక నివేదిక సమర్పించారు.

రైల్వే సిబ్బంది కాలనీ కమిటీగా పేరు మార్చడానికి సర్వసభ్య సమావేశం వారు అంగీకరించారు.

1970–71 సంవత్సరానికి యీ దిగువ కార్యవర్గం ఎన్నిక అయింది.

శ్రీ ఎస్. సీతారామరావు, శ్రీ ఎస్. వేదాంతం ఉపాధ్యక్షులు, శ్రీ ఎ. వి. మోహనరావు కార్యదర్శి . శ్రీ ఎస్. సుబ్బసుందరరావు, శ్రీ వి. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ ఎం. కె. దయాకరమూర్తి కోశాధికారి శ్రీయుతులు ఎల్. ఎం. నర్లకర్ ముక్కంటేశ్వరరావు, ఎస్. బి. నాయక్, జి. సుందరబాబు బి. వీరయ్య, ఎం. ఎస్. చారుస్, వి. వి. కృష్ణమూర్తి డి. హనుమంతరెడ్డి కార్యవర్గం సభ్యులు.

లోక్‌సభలో ఎం.ఎల్. సోంధీకి సభాపతి ధిల్లాన్ తీవ్ర హెచ్చరిక

ఢిల్లీ పాలక వర్గం ఋణాలపై రవాణామంత్రి సమాధానం కారణంగా సభలో గందరగోళం

న్యూఢిల్లీ, మే 8

లోక్‌సభా కార్యకలాపాలకు అడ్డుతగలడం కొనసాగించి పట్టుయితే తాము శ్రీ ఎం ఎల్. సోంధీని సభనుంచి బయటికి పంపవలసి వస్తుందని సభాపతి శ్రీ ధిల్లాన్ నేడు లోక్‌సభలో తీవ్రంగా హెచ్చరించారు.

అంతకుముందు శ్రీ సోంధి (జనసంఘం) కొన్ని నిముషాలపాటు రవాణాశాఖ ఉపమంత్రి శ్రీ ఇక్బాల్‌సింగ్‌పై కేకలు వేయడం సాగించారు.

తమ స్థానంలో కూర్చోవలసిందని, ఉప మంత్రినిసమాధానంచెప్పవలసిందని, శ్రీసోంధీ విజ్ఞప్తి చేయడం ఆదేశమివ్వడం చేసిన తర్వాత సభాపతి ఆయనను స్థైర్యంగా హెచ్చరించారు. సభాపతి విజ్ఞప్తులను సభ్యుడు పాటించలేదు.

అంతకు ముందు శ్రీ ధిల్లాన్ చలోక్తిగా మాట్లాడుతూ, శ్రీ సోంధీ తమగదికి వచ్చినప్పుడు చక్కగా ప్రవర్తిస్తారని, కాని సభకు వచ్చినపుడు ఆయనకేమవుతుందో తమకు తెలియడంలేదని పేర్కొన్నారు. కొంత ప్రశాంతతనలవర్చుకొంటే శ్రీ సోంధీసభ్యులో రక్షించవలె ప్రకాశించగలరన్నారు.

ఈ సలహా శ్రీ సోంధీని ప్రభావితం చేస్తుందని సభాపతి భావించి వుంటారు. కాని, కొద్ది నిముషాల తర్వాత, రవాణా మంత్రి శ్రీ జె. రఘురామయ్య ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ఢిల్లీ రవాణాసంస్థనష్టపడకుండావుండాలంటే రవాణా రుసుములు పెంచడం ఒక్కటే మార్గమని, కాని (జనసంఘం ఆర్యన వున్నిని) ఢిల్లీ పాలకవర్గం "రాజకీయ ప్రయోజనాన్ దృష్ట్యా" రుసుముల పెంపుదలకు సిద్ధంగా లేదని అనగానే శ్రీ సోంధీ, తమ పార్టీ సహచరులతో కలిసి కేకలు వేయడం ప్రారంభించారు.

శ్రీ రఘురామయ్యపై ప్రకటన చేయగానే శ్రీయుతులు బలరాజ్ మధోక్, హర్‌దయాల్ దేవగణ, కె. ఎల్. గుప్తా, శారదానంద్, ఎం. ఎల్. సోంధీ, తదితరులు మంత్రి చేసిన నిందను నిరసన తెలిపారు.

కూర్చోవలసిందని, ఎవరో ఒక సభ్యుడు తాను చెప్పదలచింది చెప్పనివ్వాలని సభాపతి చేసిన విజ్ఞప్తులను నిర్లక్ష్యంచేస్తూ వారు కొద్ది నిముషాలపాటు కేకలు వేయడం కొనసాగించారు.

చివరికి వారు కూర్చుని, ఢిల్లీ పాలకవర్గం అభిప్రాయం వివరించడానికి శ్రీ మదోక్‌కు అవకాశమిచ్చారు, శ్రీ సోంధీ పెద్దగొంతుతో సభా కార్యకలాపాలు అడ్డుతగులడం ప్రారంభించారు.

కేకలు వేయడం ఏమని కూర్చోవలసిందని శ్రీ సోంధీని సభాపతి కోరారు. అయినా శ్రీ సోంధీ తమ కేకలు కొనసాగించడంతో, ఈ విధమైన అలవరోధాన్ని తాము సహించజాలమని సభాపతి అన్నారు. ఇది తమ తుదిహెచ్చరిక అనీ, దాని పాటించకపోతే తాము సభ్యుని బయటకు పంపవలసి వస్తుందని ఆయన చెప్పారు.

సభాపతి సభ్యుని ప్రవర్తనను దృష్టిపెట్టి తన్ని, కూర్చోవలసిందని తిరిగి ఆదేశించి విజ్ఞప్తి చేశారు.

చివరికి శ్రీ సోంధీ అడ్డు తగలడమాని తమ స్థానంలో కూర్చోవడంతో సభాపతి తాము గైకొనదలచిన తీవ్ర చర్య గైకొనవసరం లేకపోయింది.

ఢిల్లీ రవాణా సంస్థ 11 కోట్ల రూపాయలపెట్టుబడులు దాదాపుఅంతటినీ కేంద్రం భరించిందని, శ్రీ రఘురామయ్య తమజవాబులో చెప్పారు. ఈ పెట్టుబడిని తిరిగి ఇవ్వకపోగా, ఢిల్లీపాలకవర్గం వడ్డీకూడా చెల్లించలేదన్న ఆయన అన్నారు. ఋణం తిరిగి చెల్లించే కాలప్రణాళికలను కూడా వారు ఇవ్వలేదు.

అంతకు ముందు రవాణా శాఖ ఉపమంత్రి శ్రీ ఇక్బాల్‌సింగ్ ప్రధాన ప్రశ్నకు జవాబిస్తూ 150 బస్సుల కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఢిల్లీ రవాణా సంస్థకు కోటి రూపాయల ఋణం ఇస్తూతున్నదని, మరొక 250 బస్సులు సంపాదించడంకోసం వచ్చే ఏడాది మరి కొన్ని ఋణాలివ్వతోతున్నదని తెలియజేశారు.

తూర్పు పాక్ నుంచి వచ్చిన వారందరికీ పునరావాసం

బెంగాల్ ప్రభుత్వం సిఫారుకు కేంద్రం ఆమోదం రాజ్యసభలో సంజీవయ్య వెల్లడి

న్యూఢిల్లీ, మే 8: తూర్పు పాకిస్తాన్ నుంచి వచ్చిన వారందరికీ పునరావాసం నిమిత్తం కూర్చాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం చేసిన సిఫార్సును కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది.

తూర్పు పాకిస్తాన్‌నుంచి వస్తున్న శరణార్థులకు పునరావాసం కొరకు కేంద్రప్రభుత్వం ఏర్పరచిన సంప్రదింపుల సంఘం సమర్పించిన నివేదికపై నేడు రాజ్యసభలో సమాధానమిస్తూ, కార్మిక పునరావాస శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ విషయం ప్రకటించారు.

శ్రీ చిత్తబాబు (ఫార్వర్డ్ బ్లాకు) ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుతం తూర్పు పాకిస్తాన్ నుంచి వస్తున్న శరణార్థులలో అత్యధిక సంఖ్యాకులకు సరిఅయిన పత్రాలు లేవని ఆయన తెలియజేశారు. గడచిన వారాలు మాసాలలో రోజుకు 2 వందల నుంచి మూడు వందల మంది కొన్నిసార్లు శరణార్థులు తూర్పు పాకిస్తాన్‌నుంచి పశ్చిమ బెంగాల్‌కు వస్తున్నారని, వారిలో స్త్రీలు "దయనీయంగా వున్నారు" అయన అన్నారు. వారికి సరైన పత్రాలు కూడా లేవని స్త్రీలు బాధలు పడుతున్నారని ఆయన తెలిపారు.

గడచిన నాలుగు మాసాలలో తూర్పు పాకిస్తాన్‌నుంచి 30 వేల మందికి పైగా శరణార్థులు పశ్చిమ బెంగాల్‌కు వచ్చి వుండగా, శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు. వారికి అన్ని సదుపాయాలు సమకూర్చవలసిందని కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరిందని, ఈ ఖర్చులంతయు కేంద్రం భరిస్తుందని, ఆయన తెలిపారు.

శ్రీ బి. మురారి (ఎస్. ఎస్. పి.) ప్రశ్నకు సమాధానమిస్తూ, మధ్యవారిలో ఏర్పాటు తూర్పు పాకిస్తాన్‌నుంచి వలసలు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు. భద్రతా లేమి, ఆర్థిక మాంద్యం ఈ శరణార్థులు భారత్‌కు రావడానికి గల కారణాలుగా చెప్పబడుతున్నాయి.

గడచిన కొన్ని సంవత్సరాల కాలంలో తూర్పు పాకిస్తాన్‌నుంచి మొత్తం 10,78,332 మంది భారత్‌కు వలస వచ్చారని ఆయన తెలిపారు.

జీతంతో కూడిన సెలవుల పెంపు

రాష్ట్ర కార్మిక సలహా సంఘం సమ్మతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 7 : ఆంధ్రప్రదేశ్, ఫ్యాక్టరీలు, సంస్థల (జాతీయ ఉత్సవాలు, ఇతర పండుగలు) బిల్లు 1970–లో పొందుపరచబడిన విధంగా జీతంలో కూడిన సెలవు దినాలను 7 నుంచి 8 కి పెంచాలన్న ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ కార్మిక సలహా సంఘం ఆమోదించింది.

ఈ సలహా సంఘం మొన్న మంగళవారం నాడు కార్మిక శాఖామంత్రి శ్రీ జి. సంజీవ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని కమిటీ హాలులో సమావేశమైనది.

సంఘం సభ్యులకు తోడు కార్మిక సమస్యలు, నిర్వహణ సమస్యల గురించి ప్రత్యేక పరిజ్ఞానం, అనుభవం ఉన్న ఉద్యోగులు, యజమానుల ప్రతినిధులు 25 మంది కూడా సమావేశానికి ప్రత్యేకాహ్వానితులుగా హాజరైనారు.

సమావేశం ఎజెండాలో 21 అంశాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల కమిషన్ బిల్లు (1970), ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీలు, సంస్థల (పండుగలు, సెలవుదినాలు) బిల్లు 1970, వీటిని శాసనసభగా గత సమావేశములో ప్రవేశపెట్టడం జరిగింది.

అనువదితమైన కొన్ని కార్మిక పద్ధతులను నివారించడం కోసం కార్మిక సంఘాలను గుర్తించడానికి, రాష్ట్రానికి ఉన్నతాధికారాలు గల స్వతంత్రమైన పారిశ్రామిక సంబంధాల సంఘాన్ని ఏర్పాటుచేయడానికి 1970 ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల సంఘం బిల్లు వీటికిలోస్తుంది.

బిల్లు లక్ష్యాలు, సూత్రాలపట్ల స్థూలమయిన అంగీకారం కుదిరింది. బిల్లులోని అంశాలను క్లాజువారీగా పరిశీలించి, ఒక నివేదికను సమర్పించడం కోసం, శ్రీయుతులు ఆర్. రామచంద్రరావు, ఎ.కె. ముఖర్జీ, ఎ.కె. చక్రవర్తి (యజమానుల ప్రతినిధులు). ఎం. నవాజ్‌ఖాన్, ఎస్. రాఘవేంద్రరావు, కె.ఎల్. మహేంద్ర (ఉద్యోగుల ప్రతినిధులు) పి. ఎస్. శాస్త్రి (కార్మిక శాఖ కమిషనర్)లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఈ సంఘానికి శ్రీ సి.ఎస్. శాస్త్రి అధ్యక్షుడుగా ఉంటారు.

—— o ——

కాకినాడ సాహితీ సంఘం

కాకినాడ, మే 7 : కాకినాడ సిటీ సంఘంకు శ్రీలంక వెంకటేశ్వరరావు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. డాక్టర్ పి. వి. సత్యనారాయణ కార్యదర్శిగాను, శ్రీ పి. చెన్నకేశవులు సంయుక్త కార్యదర్శిగాను ఎన్నికయినారు.

మేనేజింగ్ కమిటీ సభ్యులుగా శ్రీయుతులు కె. నరసింగరావు ఎ. రామమూర్తి, పేరుసుందరరావు, కె. సత్యనారాయణ, జె. వి. సుబ్బారావు రోళ్ల శేషగిరిరావు, సి. హెచ్. నాగేశ్వరరావు, బి. సీతారామయ్యలు ఎన్నికయినారు. (స్వ.వి.)

నైరోబీలోని ఆసియన్స్

1312 మంది మొంబాసా నుంచి భారత్ పయనం

నైరోబి, మే 8 : 1312 మంది ఆసియన్లు మొన్నరాత్రి మొంబాసా నౌకలో మొంబాసా నుంచి భారత్ బయలుదేరి వెళ్లినట్టు నైరోబి పత్రిక డెయిలీ నేషన్ నిన్న తెలిపింది.

చవాన్ లేఖపై మాజీ సంస్థానాధీశుల చర్చలు

న్యూఢిల్లీ, మే 8: లోక్‌సభ ప్రస్తుత సమావేశంలోగా రాజభరణాల రద్దుకు బిల్లు ప్రవేశపెట్టబడగలదని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ మాజీ సంస్థానాధీశులకు పంపిన లేఖలు వ్రాయడంతో మాజీ సంస్థానాధీశుల మధ్య నిన్న తీవ్ర సంచలనం కానవచ్చింది.

నిన్న సాయంత్రం పార్లమెంటు సభ్యులైన మాజీ సంస్థానాధీశుల సమావేశంరెండు సార్లు జరిగింది. ధరంగధర మహారాజ తాను ప్రధానమంత్రితో జరిపిన చర్చలపై తన సహచరులకు వివరించారు.

ఇది ఇలా వుండగా రాజభరణాలు కలిగి వుండడం లాభార్జనతో కూడిన పదవిలో వుండడంగా ప్రకటన చేస్తూ ప్రజా ప్రతినిధుల చట్టాన్ని సవరించాలని, పిడిగా మరో బిల్లు ద్వారా సంస్థానాధీశుల హక్కులు రద్దు చేయాలనే ప్రతిపాదకుల గట్టి మద్దతు వ్యక్తమవుతున్నది.

మాజీ సంస్థానాధీశులలో చాలా మంది సాధారణ పౌరుని సామాన్యహక్కులు తాము కూడా పొందడానికి గాను భరణాలు వదులుకోదానికిష్టపడలేదు. కనుక,వారు రాజకీయాలు పార్లమెంటులో చేయడానికి ఇది లేకపోతే మార్గమని ఈ ప్రతిపాదన చేసిన వారు వాదిస్తున్నారు.

రాజ్యాంగం సవరణ బిల్లు ఆమోదింపచేయడంలో ఎదురయే ఇబ్బందిని దాటడానికి ప్రధానంగా ఈ ప్రతిపాదన చేయబడినట్లు తెలుస్తున్నది.

సభ్యుల స్పష్ట మెజారిటీ వోటింగ్‌లో సాధారణమెజారిటీ సవరింపడానికి కావలసిందని కాని మూడింట రెండు వంతుల మెజారిటీ వుంటేనే రాజ్యాంగం సవరణ బిల్లు ఆమోదింపబడడం సాధ్యం.

కాని పై ప్రతిపాదనకు అధికార పక్షం లోని చిన్న వర్గం, కొందరు ప్రతిపక్ష సభ్యులు కూడా వ్యతిరేకిస్తున్నారు. ఇది రాజభరణాలు, హక్కులు రద్దు అనే ప్రధాన సమస్యను పెద్దలోపల ఎట్టించగలేనని వారు అభిప్రాయపడుతున్నారు. భరణాలు పెరగ వుండడం లాభకరమగల పదవిగా ప్రకటించడం వల్ల వారు మధ్యవర్తులతో పోటీ పడుతుండడం మాత్రం నిరోధిస్తున్నది.

రాంభరణాలు ఈ విధంగా ఏర్పరచాలని, దానిని లాభార్జనతో కూడిన పదవిగా ప్రకటించాలన్న సూచన లోగడ రాజ్యాంగ పరిషత్తులో అప్పటి సోషలిస్టు పార్టీ చేసింది కాని రాజ్యాంగ పరిషత్తు దానిని ఆమోదించలేదు.

——o:o——

ఆంధ్రప్రదేశ్ ఎం.పి.ల సమావేశం

తెలంగాణా సమస్యపై చర్చ : తిరిగి 12న సమావేశం

న్యూఢిల్లీ, మే 8 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు 20 మంది నిన్న సాయంత్రం సమావేశమైనారు. ప్రత్యేక తెలంగాణా సమస్యకు అంగీకారయోగ్యమైన పరిష్కారం కోసం యీ సమావేశం జరిగింది.

నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదీ సమావేశంలో రూపొందలేదని తెలంగాణా ఐక్య సంఘటన నాయకుడు శ్రీ వి. బి. రాజు పత్రికల వారికి చెప్పారు. మే 12 న తిరిగి పార్లమెంటు సభ్యులు సమావేశమవుతారు.

సమావేశం లక్ష్యాల గురించి తాము అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం రానందున సమావేశం కొంతసేపు సాగిన తరువాత శ్రీమతి యశోదారెడ్డి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ వెళ్లిపోయారు.

శ్రీ కోటపుస్సయ్య శ్రీ శ్రీనివాసరెడ్డిలు సమావేశానికి హాజరు కాలేదు. ప్రత్యేక తెలంగాణా సమస్య ఇంకా సమస్యగానేవున్నదుఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయడం అర్థరహితమని వారు పేర్కొన్నారు.

కొంత మంది రాజకీయవేత్తలు పునరావాసం కల్పించడంతో సహా రాజకీయ సమస్యను మాత్రమే పరిష్కరించవలసి ఉంది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఎలా గద్దె దించాలని శ్రీ రాజ ఆయన స్నేహితులు సమావేశం ఏర్పాటు చేస్తే అర్థం చేసుకోవచ్చునని వారు అన్నారు.

శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, తిరుమల రావు, బలరామరాజు, అంజిరెడ్డి, ప్రసాద్, రామేశ్వరరావు, సురేంద్రరెడ్డి రమాపతిరావు, అక్బరుద్దీన్ ప్రభృతులు సమావేశానికి హాజరయినారు.

కొరిశెపాడు పంచాయితీ సమితి - టెండరు నోటీసు

కొరిశెపాడు పంచాయితీ సమితిలోని ఈ దిగువ నూచించిన పనులు చేయుటకు గాను రిజిస్టర్డు కాంట్రాక్టర్ల వద్దనుండి సీలువేసిన టెండర్లు తేది 14–5–70 సాయంత్రము 4 గంటల వరకు కొరిశెపాడు పంచాయితి సమితి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచేగాని వారిచే అధికారము పొందినవారిచేగాని తీసుకొనబడి అదే రోజు సాయంత్రము 4–30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. టెండరు ఫారములు తేది 13–5–70 మధ్యాహ్నం 3 గంటలలోపుగా పొందవచ్చును. టెండరుఫారముల ఖరీదు డిపాజిట్టు మొత్తము కొరిశెపాడు సమితి నిధులకు చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును.

క్ర. నెం.	పని పేరు	పని విలువ	డిపాజిటుమొత్తం	టెండరు ఫారం ఖరీదు
1.	కొరిశెపాడు సమితి ఆఫీసు, సీడు స్టోరుల విద్యుద్దీ

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. వైశాఖ శు. చవితి శనివారం

1970 సం. మే 9 శనివారం. చవితి: రా. 8.28, మృగశిర: ఉ. 7.59, వర్జ్యం: సా. 5.04 మొదలు 6.48 వరకు.

1970 సం. మే 10 ఆదివారం. ఆది. పంచమి: రా. 10.04, ఆర్ద్ర: ప.9.55, వర్జ్యం: రా. 11.09 మొదలు 12.55 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యాప్రియమును తన మనంబునకగుం దా
నొరులకు నవి సేయ కునికి
పరమార్థంబగు ధర్మవిదుల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. వైశాఖ శు. చవితి శనివారం

జపాను - భారత దేశము

జపాన్ భారతి దేశాల మధ్య ఆర్థిక సంబంధమైన సహకారంలో నూతన అధ్యాయం ప్రారంభంకోసం, తాము ఎదురుచూస్తున్నట్లు భారతి విదేశ వ్యాపార మంత్రి శ్రీ బి ఆర్. భగత్ టోక్యో ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ చెప్పారు.

నిజానికి ఈ రెండు దేశాల మధ్యను, ఆర్థికరూపమైన సంబంధాలు ఇంతకాలంగా దిన దిన ప్రవర్ధమాన మవుతూ వస్తున్నాయి. భారతి దేశం నుంచి ఇనుప ఖనిజాన్ని పెద్దస్థాయిలో జపాన్ కొంటున్నది. భారతి దేశంలో రేవుల అభివృద్ధికి సహాయం చేస్తున్నది ఈ సంబంధాల విషయంలో మధ్యేమధ్యే కొన్ని చిక్కులు సంభవిస్తూ వస్తున్నా అవి ఏ సందర్భంలోనూ తీవ్రరూపందాల్చ లేదు. ఇందుకు ప్రపంచ బ్యాంకు చేసిన కృషిని ఈ సందర్భంలో పేర్కొనవలసి ఉంది.

అంతేగాక ఆసియా బ్యాంకు స్థాపన సందర్భంలో కూడా జపాన్ యాక్కి భూమికను విస్మరించరాదు. ఆసియా ప్రాంతీయ సహకార పద్ధతిలో ఈ బ్యాంకు ఇప్పటికన్నా కూడా ముందుముందు ఇంకా ఎక్కువ అయిన పాత్రను నిర్వహించవచ్చు ఇప్పటికే ఆ బ్యాంకు ప్రపంచ బ్యాంకు పద్ధతిలో ఆసియా దేశాలకు పెద్ద సేవ చేస్తున్నది. అనతి కాలంలో ఆ బ్యాంకు తన సార్థకతను నిరూపించుకున్నది. కాబట్టి ఆసియా రాజ్యాన్నీ కూడా ఆ బ్యాంకు కృషి ఇంకా విస్తరించేట్లు చూసుకొని ప్రాంతీయ అభివృద్ధి సహకారకృషికి దానివలన లభించే ప్రయోజనం అధికంగా లభించేట్లు మార్చుకోవచ్చు. అందుకోసం జపాను భారతి దేశాలు కృషి చేసున్నాయి అనడంలో అనుమానం ఏమీ లేదు

పోతే జపాన్‌లో ఆసియా రాజ్యాల పట్ల బాధ్యత విషయంలో కొత్త చైతన్యం కొత్త ఎరుక ఆవిర్భవం చెందుతున్నట్లు స్పష్టంగా కన్పిస్తున్నదని శ్రీ బి ఆర్. భగత్ పేర్కొంటున్నారు నిజానికి ఆ ఆసక్తి జపాన్‌లో ఇప్పుడు కొత్తగా ఆవిర్భవించింది కాదు అదినుండీ ఉన్నదే అనిపిస్తున్నది అయితే ఇప్పుడు ఆ ఆసక్తి ఇంకా అధికం అయిఉండవచ్చు అందుకు ఆ దేశం ఆర్థిక పరిస్థితి కూడా ఇప్పుడు కిలసివస్తూ ఉండవచ్చు ఏమైనా ఆ ఆసక్తితో కూడిన బాధ్యత అప్పట అధికం అవుతూఉండటం విశేషం

అందు చేతనేనా ఆసియాలో రాజ్యాలు చాలా ఇంకా ఆర్థికమైన అభివృద్ధిని సాధించుకోనడంలోనే నిమగ్నమై ఉన్నాయి ఇంకా వెనుకబడినతనం నుంచి ఆ రాజ్యాలు బయటపడలేదు. ఆసియా సుస్థితి మొదలైన వ్యవహారంఅంతా ఈ రాజ్యాల యాక్క ఆర్థిక సుస్థితి మీద ఆధారపడిఉన్న దన్నది నిర్వివాదమైన విషయం అందుకే జపాన్ ఈ రాజ్యాల అభివృద్ధి విషయంలో తన బాధ్యతను అధికంగా గుర్తిస్తున్నది. మరి ఆసియాలో అభివృద్ధి చెందిన దేశంగా జపాన్ ఆ బాధ్యతను వహించవలసి కూడా ఉంది.

ప్రస్తుత ప్రపంచంలో ఏ ఒక్క దేశమూ ఏకత్రింగా అభివృద్ధిని సాధించడమన్నది అంతిగా కుదిరి వచ్చే విషయం కాదు ఇప్పట ఎంతో ఆధార, ఆధేయ భావ పద్ధతి పరస్పర సహకార ధోరణి సంవలనం చెందిఉంటాయి వస్తూత్పత్తి రంగంలో కూడా ఈ రకమైన సహకార పద్ధతి పని చేస్తుంది. ఆ పద్ధతి సహాయం చేసే దేశానికి సహాయం పొందే దేశానికి కూడా లాభదాయకంగా పరిణమిస్తుంది. జపాన్, భారత దేశాలు ఆర్థిక సహకార రంగంలో నూతన అధ్యాయం ప్రారంభంకోసం ఎదురుచూస్తున్నాయి అని శ్రీ భగత్ అన్నప్పుడు ఆయన ఈ రకమైన అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని అన్నాడనడంలో సందేహం లేదు. అటువంటి సహకారం ఆసియా దేశాలలో నిజమైన అభివృద్ధికి దోహదకారిగా కూడా విధిగా పరిణమిస్తుంది.

రాష్ట్రపతి ఎన్నికకే ...

1 వ పేజీ తరువాయి

కోర్టుకు వచ్చి ఉన్నట్లయితే, శ్రీ మధులిమాయే తీర్పుపై దేశపు వ్యవహారాల శాఖ దర్యాప్తు ఫలితాన్ని గురించి ఆమెను ప్రశ్నించడానికి వీలు కలిగేది.

ఫలితమేదైనా ఉండి ఉంటే అది కోర్టుకు తెలియపర్చబడి ఉండేదని శ్రీ దత్తారీ అన్నారు. కరవత్రం ఎక్కడనుంచి వచ్చిందో దేశీయ వ్యవహారాల శాఖ కనుగొనలేకపోయిందని తెలుస్తూనే ఉన్నదన్నారు.

న్యాయమూర్తి భార్గవా: ఫలితం ఏమైనా కనీసం దేశీయ వ్యవహారాలశాఖకు చెందిన ఒక్క అధికారినైనా కోర్టులో పరీక్షించి ఉండవలసింది.

శ్రీ దత్తారీ తమ వాదం కొనసాగిస్తూ, ప్రచారం సంపాదించడం, శ్రీ గిరి, శ్రీమతి గాంధినలో అగ్రనాయకులందరినీ పాక్షులుగా బోనెక్కించి వారిని క్రాస్‌పరీక్ష చేయడం శ్రీ అబ్దుల్ మనీదార్ దరఖాస్తు లక్ష్యమని అన్నారు. సత్యం, ఎన్నికలలో పవిత్రతను గురించి పేర్కొన్న శ్రీ దార్, అబద్ధాలు ఆడ్డుపైపోయిన పెక్కు విషయాలను తమ దరఖాస్తులో ఏకరువుపెట్టారని ఆయన పేర్కొన్నారు.

శ్రీ దార్ కుటుంబ మిత్రుడైన పార్లమెంటు సభ్యుడు శ్రీ జగత్‌నారాయన్ టెలిఫోన్ సంభాషణ రికార్డు చేసే వరకు శ్రీ దార్ వెళ్లారని, శ్రీ దత్తారీ అన్నారు. శ్రీ దార్ ప్రాణాలకు ప్రమాదం ఉన్నదని, తాను అనలేదని శ్రీ జగత్‌నారాయణ గట్టిగా స్పష్టం చేశారు. కాని ఆ ప్రమాదాన్ని గురించి ఏదే ఏదో మాట్లాడుతూ శ్రీ జగత్‌నారాయణ నుంచి అంగీకారం సంపాదించడానికి శ్రీ దార్ ప్రయత్నించారన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి 91 వేల రెండవ ప్రిఫరెన్స్ వోట్లు వచ్చాయని గనుక కరపత్రం వల్ల శ్రీ రెడ్డి విజయావకాశాలు దెబ్బతినలేదని ఖచ్చితంగా చెప్పవచ్చునని శ్రీ దత్తారీ అన్నారు.

1969 ఆగస్టు 13, 14 తేదీలలో లోకసభ చర్చలు చూస్తే శ్రీ కె.ఎల్. గుప్తా కరపత్రం గూర్చి ప్రస్తావించనే లేదని, తీర్పానవం గురించి మాత్రమే మాట్లాడారని అర్థమవుతుంది. కరపత్రం, సంతకాల ఉద్యమాన్ని కలగాపులగం చేసి, అయోమయం సృష్టించడం జరిగింది.

1969 ఆగస్టు 8, 11 మధ్య కాలంలో క్రియుతులు మోహన్‌ధారియా, చంద్రశేఖర్ ఢిల్లీలో లేరని, అందువల్ల ఆ రోజుల్లో వారు పార్లమెంట్ కేంద్ర హాలులో కరపత్రం సంపాదించి ఉండడానికి వీలులేదని శ్రీ దత్తారీ అన్నారు. కేంద్ర హోలు గాధను గోరింతలు కొండంతలుగా చెప్పడం జరిగిందని, దానిని యుధాతథంగా విశ్వసించడానికి వీలులేదని ఆయన చెప్పారు.

శ్రీ రామిరెడ్డి తమ దరఖాస్తులో వ్యవహరించిన తీరు అనుమానానికి అతీతమైనది కాదని, ఆయన కంగారుపడ్డ వ్యక్తిగా కనిపించారని, శ్రీ దత్తారీ అన్నారు.

దేశానికిగాని, వ్యక్తులకు గాని ఎలాంటి మేలు జేకూర్చని ప్రహసనం ఈ దరఖాస్తుల వల్ల సృష్టించబడిందని ఆయన పేర్కొన్నారు. బాధ్యతాయుత దృష్టి ఏమాత్రం లేకుండా ఈ దరఖాస్తుల దాఖలైనవని అందువల్ల వాటిని కొట్టివేయాలని ఆయన చెప్పారు.

కంబోడియా సరిహద్దులో కమ్యూనిస్టుస్థావరాలధ్వంసం

అమెరికాదళాల పురోగమనం: 100 మైళ్ళ పొడవున యుద్ధ శ్రేణిఏర్పాటుకుయత్నం

సైగాన్, మే 8

కంబోడియాలోని పార్ట్‌బీక్ ప్రాంతంలోగల వియత్కాంగ్ దళాల స్థావరాలను తాము పూర్తిగా ధ్వంసం చేశామని దక్షిణ వియత్నామ్ సైన్యాధికారి ఒకరు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఈ దాడులలో పదివేలమంది సైగాన్ ప్రభుత్వ సైనికులు పాల్గొన్నారు. మొన్న ఉత్తర వియత్నామ్ దళాలు సైనిక మండలం ప్రాంతంలో అమెరికా స్థావరాలపై పెద్ద యెత్తున దాడులు జరిపి విశేష నష్టం కలిగించాయి. ఈ దాడులలో 29 మంది అమెరికన్ సైనికులు మరణించారు. 31 మంది గాయపడ్డారు.

కంబోడియాలో ఇంతవరకు జరిగిన దాడులలో మూడువేల మంది కమ్యూనిస్టు సైనికులు మరణించారు.

మెకాంగ్ నది పశ్చిమ తీరాన గల వియత్కాంగ్ దళాలను తరిమివేయడానికి కంబోడియా దళాలు వెళ్లగా, వియత్కాంగ్ దళాలు మెరుపుదాడి జరిపి విశేష నష్టం కలిగించాయని నాంపేన్‌లో కంబోడియా సైనిక ప్రతినిధి ఒకరు తెలియజేశారు మొదట జాతీయ రహదారి కీలకమైనది. ఈ రహదారి ఇంతవరకు వియత్కాంగ్ దళాల ఆధీనంలోనే వున్నది. ఈ రహదారిని ఎక్కడికక్కడ వియత్కాంగ్ దళాలు బాంబులతో పేల్చి గండ్లు కొట్టాయి. కంబోడియా దళాలపై వియత్కాంగ్‌లు మెరుపుదాడి జరిపి తీవ్రనష్టం కలిగించాయి.ఆప్రాంతంలో వున్న గ్రామ ప్రజలకు వియత్కాంగ్ దళాలు రక్షణ ఇచ్చాయి.

కంబోడియాలో తీవ్రపోరాటం ప్రారంభమై నిన్నటికి ఎనిమిది రోజులైంది.

నాంపేన్‌కు ఈశాన్యంగా 340 మైళ్ల దూరంలో వున్న కీలకమైన పట్టణం క్రెటీ నిన్న వియత్కాంగ్ దళాలవశమైంది. ఇది మొండల్కిరి రాష్ట్ర రాజధాని. మెలోనాన్ అనే మరొక కీలకపట్టణం కూడా వియత్కాంగ్ దళాల వశమైంది.

క్రెటీ పట్టణం ఇప్పటికి మూడుసార్లు చేతులు మారింది.

ప్రేవెంగ్ రాష్ట్ర రాజధాని అయిన ప్రేవెంగ్ పట్టణం కూడా వియత్కాంగ్ దళాల చక్ర బంధంలో వున్నదని, ఈ పట్టణంలో వున్న కంబోడియా దళాలు నాంపేన్‌లోని సైన్యాధికారులతో రేడియో సంబంధాలను మాత్రమే కలిగి వున్నారని కంబోడియా సైనిక ప్రతినిధి చెప్పారు.

వియత్కాంగ్ సైన్యాలు నాంపేన్‌కు 45 కిలోమీటర్ల దూరంలోని పీక్‌లువాంగ్ పట్టణానికి ఎనిమిది కిలో మీటర్ల దూరంలోను వున్నవి. పీక్ లువాంగ్ పట్టణాన్ని తిరిగి స్వాధీన పరచుకొనడానికి బయలుదేరిన కంబోడియా దళాలు తీవ్ర నష్టానికి గురి అయినవి

కంబోడియా దళాలు కొకిథాయ్ అనే గ్రామాన్ని తిరిగి వశపరుచుకున్నాయి.

అమెరికా దళాల పురోగమనం

అమెరికా, దక్షిణ వియత్నామ్ సేనలు నిన్న కంబోడియాలో ముందుకు సాగిపోతున్నవి

కంబోడియాలోని ఫిష్‌హుక్, పార్ట్ బీక్ ప్రాంతాల మధ్య సంబంధాలను కొట్టి రోజులలో అమెరికా దళాలు పునరుద్ధరించగలవని భావిస్తున్నారు.

అమెరికా, దక్షిణ వియత్నామ్‌దళాలు కంబోడియాలో 100 మైళ్ల పొడవున యుద్ధ శ్రేణిని ఏర్పాటు చేయగలవని సైగాన్ సైనిక వర్గాలవారు చెప్పారు.

పీసాన్ ప్రాంతంలో అమెరికా దళాల సంఖ్య ఆయిదు వేలు వున్నదని ప్రకటించారు.

కంబోడియా సరిహద్దులలో అమెరికా దళాలదాడులు మరి అయిదు వారాలపాటు కొనసాగుతవని సైగాన్ వర్గాలవారు చెప్పారు.

తీపి ఎక్కువ తినకుని మంత్రి విజ్ఞప్తి

పంచదార నిల్వల సమృద్ధి

న్యూఢిల్లీ, మే 8 : దేశంలో పంచదార నిల్వలు యెక్కువగా వున్నాయి కనుక ప్రజలు అధికాంశం పంచదారను వినియోగించాలి అని ఇటీవల ప్రజలను తాము విజ్ఞప్తి చేసినమాట వాస్తవమే నని, ఆహార శాఖ మంత్రి శ్రీ ఎ.పి. షిండే నిన్న లోకసభలో అంగీకరించారు.

ఈ విజ్ఞప్తికి ఫలితం ఏమైనా కలిగిందా? అని పశ్నలు వేసిన ప్రశ్నకు మంత్రి పోయినేడాది కన్నా ఈ ఏడాది ఎక్కువ పంచదార ప్రజలవాడుకున్నారని అయితే ఇది చాలదని ఇంకా ఎక్కువ పంచదార వినడకం వుండాలని ఆశిస్తున్నానని మంత్రి అన్నారు.

దేశంలో అక్టోబర్ 1969 నుంచి 1970 సెప్టెంబరు మధ్య ఏడాదికాలంలోను 33 లక్షల టన్నుల దాకా వుండగలదని, కాని దేశంలో ఈ సమయానికి 55 లక్షల టన్నుల పంచదార వున్నదని మంత్రి వివరించారు. ఇందులో గత ఏడాది మిగుల నిల్వలు కూడా వున్నాయి. ఇక ఈ సీజన్‌లో మిగిలిన మూడు మాసాలకు గాను 10 లక్షలు అవసరం అవుతుంది అని ఈలోగా కొత్త కోటా పంచదార వస్తుంది అని శ్రీ షిండే అన్నారు.

1970 లో భారత్ 3.2 లక్షల టన్నుల పంచదారను ఎగుమతిచేయగలదని ఇప్పటికి 22.25లక్షల టన్నుల పంచదార ఎగుమతికి ఏర్పాట్లు జరిగాయి అని మంత్రి చెప్పారు.

కలకత్తా కళాశాలలో నక్సలైట్ల దాడి

కలకత్తా, మే 8 : నక్సలైట్లుగా చెప్పబడ్డ తున్న కొంతమంది యువకులు నిన్న మధ్యాహ్న కలకత్తాలోని ఒక కళాశాల ప్రిన్సిపల్ గదిలోనికి,గ్రంథాలయంలోకి ప్రవేశించి ఫర్నిచర్‌ను అద్దాలను బద్దలు కొట్టారు. బాణ సంచాను కాలుస్తూ పారిపోయారు. దారిపోయేవారిని కత్తులతో పొడిచారు. దారిపోయేవారు గాయాలు తగిలాయి.

రాష్ట్రపతి ఎన్నిక దావా:

ఎవరికి ఓటువేశారో సాక్షిని అడగవచ్చు

న్యాయవాదులకు న్యాయమూర్తులసలహా

న్యూఢిల్లీ, మే 8 : రాష్ట్రపతి ఎన్నికల సమయంలో విడుదలయిన కరపత్రం ప్రభావం ఓటర్లపై ఉన్నదో లేదో నిరూపించడానికి, రాష్ట్రపతి ఎన్నికలో ఎవరికి ఓటు చేశారని సాక్షిని న్యాయవాది ప్రశ్నించేందుకు ఎలాంటి అభ్యంతరమూ లేదని న్యాయమూర్తి సీక్రీ, న్యాయమూర్తి భార్గవ నిన్న రాష్ట్రపతి ఎన్నిక దావా విచారణ సమయంలో వాదుల తరపున న్యాయవాదికి తెలియజేశారు.

న్యాయవాది తనకు కావలసిన సమాధానాన్ని పొందడం కోసం సాక్షిని ఒత్తిడి చేయరాదని న్యాయమూర్తి భార్గవ చెప్పారు. అయితే సాక్షి తాను ఎవరికీ ఓటు వేసింది చెప్పదలచుకొన్నట్లయితే నిరభ్యంతరంగా చెప్పవచ్చునని ఆయన అన్నారు.

సాక్షి స్వచ్ఛందంగా ఆ సమాచారాన్ని ఇవ్వవచ్చునని ఆయన తెలిపారు.

శ్రీ వి.వి. గిరి తరపు న్యాయవాది శ్రీ దఫ్తారీ మాట్లాడుతూ నిజానికి ఒకరిద్దరు సాక్షులు తాము ఎవరికి దాటు వేసింది న్యాయస్థానంలో చెప్పారన్నారు.

అంతకుముందు శ్రీ శ్రీ రామరెడ్డి తరపు న్యాయవాది శ్రీ కె.సి. శర్మ మాట్లాడుతూ కరపత్రం ప్రభావం రాష్ట్రపతి ఎన్నికలపైన, ఓటర్లపైన ఏ విధంగా పనిచేసిందీ నిరూపించడానికి తాను బ్యాలెట్ పత్రాలను తెప్పించి చూపించవలసిన అన్నప్పుడు న్యాయమూర్తులు పై విధంగా పేర్కొన్నారు.

శ్రీ శర్మ రెండవ రోజుగా నిన్నటి వాదాన్ని కొనసాగిస్తూ అధికార కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ శీలం సంజీవరెడ్డి వ్యక్తిత్వాన్ని దూషిస్తూ ప్రచురించిన కరపత్రం పంపిణీ వల్ల ఎన్నిక శ్రీ గిరికి అనుకూలంగా పరిణమించినదని అందుచేత రాష్ట్రపతి ఎన్నికను చెల్లనేరదని ప్రకటించాలని చెప్పారు.

ఎన్నికలో తమ పక్షం వచ్చిన రీతిని ఓటు చేయడానికి ఓటర్లకు గల హక్కులో కరపత్రం జోక్యం చేసుకొన్నదని ఆయన వాదించారు. ఇది అసంగతమైన పలుకుబడి క్రిందకు, ఎన్నికలో జోక్యం క్రిందకు వస్తుందని, తద్వారా ప్రజా ప్రతినిధుల చట్టంలోని నిబంధనల క్రింద అవినీతి చర్య అవుతుందని ఆయన అన్నారు.

కరపత్రం పంపిణీ అవినీతి చర్య అన్న తన వాదాన్ని సమర్థించుకోడానికి శ్రీ శర్మ గతంలోని సుప్రీంకోర్టుల తీర్పులను ఉటంకించారు.

శ్రీనగర్‌లోని ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల

నిరవధికంగా మూసివేత

శ్రీనగర్, మే 8— మూడు రోజులుగా విద్యార్థుల ఆందోళనకు నిలయంగా వున్న ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలను నిరవధికంగా మూసివేశారు.

కళాశాల పాలకవర్గం అధ్యక్షురాలైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని, కళాశాల ప్రతినిధి ఒకరు తెలిపారు.

కళాశాల పరిపాలనలోని విద్యార్థులను ఖాళీ చేయవలసిందిగా కోరారు.

ఏప్రిల్ 8వ కొత్త ప్రిన్సిపల్ శ్రీ వి. ఇ. దేవ్ పదవీస్వీకారం జరిగిన గంట లోపల 150 మంది విద్యార్థులు శ్రీ దేవ్ రాజీనామా చేయాలని నినాదాలు చేయడంతో గొడవ ప్రారంభమైనది.

భారత, జపానుల ఆర్థిక సహకారం

పెంపొందే అవకాశాలు లభిస్తాయి

కేంద్రమంత్రి శ్రీ భగత్ వివరణ

టోక్యో, మే 8: జపాన్ ఆర్థిక వ్యవస్థకు భారత ఆర్థికవ్యవస్థ సహకరించగల శక్తిని సంపాదించినదని జపాన్‌కు విశ్వాసం ఏర్పడినట్లు భారత విదేశ వాణిజ్య మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న ఇక్కడ చెప్పారు.

జపాన్ నేషనల్ ప్రెస్ క్లబ్ సమావేశంలో శ్రీ భగత్ మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి మార్గంలో శీఘ్రంగా పయనిస్తున్నదని జపాన్ విశ్వసిస్తున్నదని అన్నారు.

జపాన్‌తో సహకారం పెంపొందించుకొనే కొత్త శకం కోసం తాము ఎదురు చూస్తున్నామని కొన్ని రంగాలలో సమిష్టిగా సంస్థలను వెలకొల్పవచ్చునని, తద్వారా ఉభయ దేశాల ప్రయోజనాలకు కృషి చేయవచ్చునని, ఈ విషయమై రెండు దేశాలు ప్రస్తుతం పరిశీలిస్తున్నవని శ్రీ భగత్ పేర్కొన్నారు

ఆసియా దేశాల ఆర్థిక అభివృద్ధి పట్ల గల బాధ్యతను జపాన్ ఇప్పుడు గుర్తించిందని చెప్పారు.

—:o:—

తాడేపల్లిగూడెంలో మహిళాసంస్థ వారికోత్సవం

తాడేపల్లిగూడెం, మే 8: ఆదర్శ బాల మందిర్ మహిళా సంస్థల వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ దాసరి పెరుమాళ్లు, సంస్థ కార్యదర్శిని ఆదర్శంగా ఈ సంస్థను నడుపుచున్నందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ఇట్టి సంస్థలు జయప్రదమవుటకు స్థానిక పెద్దలు సహకరించి, పురోగమనానికి అవకాశం కల్పించాలన్నారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖవారు ఇదివరలో, ఇట్టి సంస్థలకు తోడ్పడేవారనీ, ఇప్పుడిది జరగటం లేదనీ, శ్రీ పెరుమాళ్లు అన్నారు.

ఈ సంస్థల గ్రాంటులకు తాము కేంద్రానికి సిఫార్సు చేశామని ఈ జిల్లాలో అప్పుడు లభించగలదని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

పురపాలకసంఘ అధ్యక్షులు, శ్రీ ఈలి ఆంజనేయులు సభను ప్రారంభిస్తూ, ఈ సంస్థకు సహాయాన్ని అందించమని మంత్రిని కోరారు.

శ్రీ పెరుమాళ్లకు, శ్రీ వేమూరి రాధాకృష్ణమూర్తికి సన్మాన పత్రములు సమర్పించబడినవి.

కార్యదర్శిని నివేదిక అనంతరం, శ్రీ రాధాకృష్ణమూర్తి సంస్కృత పాఠశాలను ప్రారంభించారు.

శ్రీమతి రమాదేవి గోయింకా 'ఇందిర; సంగీత నృత్య నాటక కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీమతి హెచ్. పీటర్స్, శ్రీ మెండు నరసింహారావు ప్రసంగించారు. స్టేట్ బ్యాంకు ఏజెంట్, శ్రీ వద్దాది బ్రహ్మాలింగం, సావిత్రి మెమోరియల్ స్కాలర్‌షిప్‌ను అందజేశారు. శ్రీమతి విమలదేవిగోయింకా బహుమతి ప్రదానంనం చేశారు.

శ్రీ వామర్తి కామేశ్వరరావు వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

మైసూర్ ఉప ఎన్నికల ఫలితాలు:వీరేంద్రపాటిల్ వ్యాఖ్య

బెంగుళూరు, మే 8 : ఇటీవలి ఉప ఎన్నికలలో తగిలిన మూడు ఎదురు దెబ్బలను కూడా సంతోషంగానే స్వీకరించామని జీవితంలోను రాజకీయరంగంలోను ముఖ్యంగా ఎత్తుపల్లాలుఅధికంగా ఉంటాయని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ అన్నారు.

"కాంగ్రెసు సంస్థకు ఉప ఎన్నికలో మూడు వోటములు సంభవించాయి. వీటికి నేను అనేక కారణాలు చెప్పగలను కాని అవన్నీ చెప్పటం వట్ట నాకు శ్రద్ధలేదు. ఇటువంటి ఎదురు దెబ్బలు మనల్ని ఎక్కువ ఇబ్బందిపెట్టరాదు. అయితే ఈ మూడు ఉప ఎన్నికలుకూడా మా కళ్లు తెరిపించాయి. పార్టీ ఎన్నికలలోగా పార్టీలోని బలహీనతలను తొలగించుకోవాలి; అని ఆయన అన్నారు.

విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వీరేంద్రపాటిల్ ఈ దుష్ఫలితాలపై దర్యాప్తుకు కారణాలు దర్యాప్తు చేసే కమిటి ఏర్పాటుపై మీ వ్యాఖ్యానమేమని అడుగగా, దానిని తాము హర్షిస్తామని అందువల్ల తమకు లోపాలేమిటో తెలుస్తాయని అన్నారు.

మంత్రివర్గంలోని సీనియర్ మంత్రి ఎవరైనా పదవి త్యాగం చేసి పార్టీ కార్యకలాపాలను చేపట్టుతారా? అన్న ప్రశ్నకు "కమిటీ నివేదిక రావాలి. అనేక విషయాలు పరిశీలించాలి అని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

గత ఆదివారంనాడు మైసూరు అసెంబ్లీకి శివాజీనగర్, హెూస్పేట, హెూన్‌గుండ్‌ల నుంచి జరిగిన మూడు ఉప ఎన్నికలలోను కూడా కొత్త కాంగ్రెసు విజయం సాధించింది.

లేఖలు

తుపాన్ నిధి పంపిణీలో పక్షపాతం !

ఆర్యా,

నిడదవోలు మునిసిపల్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయడానికి ఇటీవల ఇక్కడకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మునిసిపల్ శాఖామాత్యులు శ్రీ ఎన్. చెంచు రామానాయుడుగారు బహిరంగ సభలో మాట్లాడుతూ తుపాను నష్ట పరిహారానికి నిడదవోలు మునిసిపాలిటీనుండి దరఖాస్తు రానేలేదని, వచ్చియుంటే తప్పనిసరిగా తుపాను నిధినుండి ఈ మునిసిపాలిటీకి కూడ కొంత సొమ్ము లభించేదని అన్నారు. మంత్రిగారి ప్రసంగానంతరం నిడదవోలు మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ, తుపాను నిధికి ఈ మునిసిపాలిటీ తరపున మొదటనే కలెక్టరుకు, ప్రభుత్వానికి కూడా దరఖాస్తులు పంపడం జరిగిందనీ, కాని అది మంత్రిగారి దృష్టిలో ఎందుకు పడలేదో కారణం తెలియదనీ ఇప్పుడైనా మాకు కొంత సొమ్మును మంజూరు చేయాలని కోరారు.

తుపాను వల్ల బాగా నష్టపోయిన మునిసిపాలిటీలో నిడదవోలు ఒకటి. ఈ నష్టాల వివరాలను తయారు చేసి ది. 11.11.69 న తేదీని ఏలూరులో జిల్లా కలెక్టరు సమావేశపర్చిన సమావేశంలో అప్పటి నిడదవోలు మునిసిపల్ చైర్మన్ పాల్గొని నష్టపరిహారం గురించి కోర్కెలను కలెక్టరుకు 4 లక్షలకు ఎస్టిమేట్లను తయారు చేసి దరఖాస్తు నిచ్చారు. దీని నకలును ప్రభుత్వ మునిసిపల్ శాఖ కార్యదర్శికి కూడా పంపారు. జిల్లా కలెక్టరు గ్రాంటు క్రింద మొత్తం రు. 331574 లు తుపాను నిధి క్రింద ది. 8.3.70 తేదీని మంజూరు చేశారు. ఈ లోగా తుపాను నిధిని మంజూరు చేయడంలో ప్రభుత్వ కలెక్టర్లకు యిచ్చిన అధికారాలను రద్దు చేసి,తానే నేరుగా మంజూరు చేయడానికి పూనుకొన్నది. అందుచేత కలెక్టరు నిడదవోలు మునిసిపాల్టీకి మంజూరు చేసిన సొమ్ము వెనుకకు వెళ్ళిపోయింది. ఈ విషయం స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంటముక్కల బుచ్చిరాయుడు గారు శాసన సభలో కూడా ప్రస్తావించారు.

ది 17.4.70 వ తేదీ జి. ఒ. ప్రకారం ప్రభుత్వం ఈ దిగువ పేర్కొన్న 26 మునిసిపాలిటీలకు గ్రాంట్లను మంజూరు చేసింది.

1. విజయవాడకు 3 లక్షల రూపాయలు. 2. గుంటూరుకు5 లక్షలు. 3. ఒంగోలుకు లక్షన్నర, 4. ఏలూరుకు 3.05 లక్షలు. 5. నెల్లూరుకు లక్ష, 6. రాజమండ్రికి లక్షన్నర, 7.కాకినాడకు లక్షన్నర, 8. చీరాలకు లక్ష, 9. నర్సాపురానికి లక్ష, 10. భీమవరానికి లక్ష, 11. కొవ్వూరుకు 50 వేలు, 12 పాలకొల్లుకు 50 వేలు, 13. తాడేపల్లిగూడెంకు 50 వేలు, 14. రామచంద్రపురానికి లక్ష, 15. మచిలీపట్నానికి లక్ష, 16. పిఠాపురమునకు లక్ష, 17. అమలాపురానికి 50 వేలు, 18. మండపేటకు లక్ష, 19. గుడివాడకు 50 వేలు, 20. బాపట్లకు 50 వేలు, 21. చీరాలకు 50 వేలు, 22 నర్సారావుపేటకు 50 వేలు, 23. పొన్నూరుకు 25 వేలు, 24. చిలకలూరిపేటకు 50 వేలు 25. తెనాలికి లక్ష, 26. కాదలి 50 వేలు

పైన పేర్కొన్న పాటలో నిజానికి తుపానుకు గురి కానటువంటి చాల మునిసిపాలిటీలకు చాల పెద్దమొత్తాలనేయిచ్చారు. కాని వీటిలో నిడదవోలు, సామర్లకోట, మునిసిపాలిటీకి మినహాయించడంఆశ్చర్యంగా వుంది. దీనికి కారణం ఈ మునిసిపాలిటీల కాంగ్రెసేతర చైర్మన్ చేతులలో ఉండడమే.

తమకిష్టమున్నమునిసిపాలిటీలకు తమ యిష్టం వచ్చినట్లు అప్పులు యివ్వడానికేనా కలెక్టర్లు నుండి మునిసిపల్ శాఖ తమ చేతులలోనికి అధికారం తీసుకొనడానికి కారణం! తనశాఖ ఆధిపత్యంలో పంపకం చేసిన 50 లక్షల రూపాయలను యిదివరకే పంచి పెట్టివేశామని మంత్రిగారు ఏప్రిల్ 12 వ తేదీని ప్రకటించారు. కాని నిజానికి పంపకాలు చేసిన సొమ్ము యొక్క జి. ఒ. తేది 17.4.70 అంటే మంత్రిగారు నిడదోలు నుండి వెళ్ళిపోయిన తర్వాత మంజూరు చేసిన మొత్తాలని. దీనినిబట్టి తుపాను నిధి అప్పులను మంజూరు చేయడంలో పక్షపాత దృష్టి అవలంబించలేదని అనుకోగలమా?

కావున ఇకనైనా మునిసిపల్ శాఖమంత్రి గారు తాము బహిరంగసభలో చేసిన ప్రకటనను సవరించుకొని, నిడదవోలు మునిసిపాలిటీకి జరిగిన అన్యాయాన్ని గుర్తించి తగు సహాయం చేయుగలరని ఆశిస్తున్నాము.

(నిడదవోలు) తిర్రాల వెంకటరత్నంబాబు.
మునిసిపల్ కన్సిలర్

శరభయ్య గుళ్ళలో పాఠశాల సమస్య

ఆర్యా!

ఆంధ్రపత్రిక 16-4-70 దినపత్రికలో శ్రీ శాలివాహన కళాశాల స్థాపించుటకు శ్రీ దుర్గా మల్లేశ్వర విద్యా సంస్థ అధ్యక్షులు ఏప్రియల్ 15వ తేదీతో ఒక వార్త ప్రచురింపబడింది. పై కళాశాల తాత్కాలికంగా శ్రీ శరభయ్యగుళ్ళ భవనాలలో ప్రారంభించనని నిర్వాహకుల అభిలాషపైనట్లు ప్రచురితమై యున్నది. అట్టి విధముగా ప్రారంభించుటకు దేవస్థానం ట్రస్టీలను ఎవరూ అనుమతి కోరి యుండలేదు. శ్రీశరభయ్య గుళ్లలో పై కళాశాలను తాత్కాలికముగా నైనను నిర్వహించుటకు వీలులేదని అటి పరిశీలించి తగు చర్యలు తీసుకోగలరు.

కొన్ని వ్యవహారాల్లో మీరు శ్రమపడినా ప్రయోజనం ఉండదు. ఉద్యోగంలో మెప్పు కురాని కార్యభారాన్

వ్యవసాయాభివృద్ధికి విస్తరణ కార్యక్రమం

వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రారంభం

హైదరాబాద్, మే 8: వరంగల్లు, వంద్యాల అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు త్వరలో 15 రోజులలో కొత్త విస్తరణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రారంభిస్తారు.

స్థానిక రైతులకు, ఆ ప్రాంతంలో పని చేసే పరిశోధనా సిబ్బందికి యీ విస్తరణ కార్యక్రమాలు సంబంధాలు కలుగ జేస్తాయి. రైతుల సమస్యలను పరిశోధన చేసే వారికీలందజేసే వారినుంచి కొత్త విజ్ఞానాన్ని వ్యవసాయదారులకు అందజేస్తాయి.

ఈ విస్తరణ కార్యకలాపాలు, ఆ ప్రాంతంలోని స్థానిక పంటల పై ప్రభావం కలిగిస్తుంటాయి. ఆ ప్రాంతంలోని వ్యవసాయదారులకు పరిశోధనా కేంద్రంతో సరాసరి సంబంధం ఉంటుంది. తమ సమస్యలకు సంబంధించిన పరిశోధన ఫలితాలు వారికి బాగా తెలుస్తాయి.

ఈ మూడు పరిశోధనా కేంద్రాలలో ఒక్కొక్క దానిలోను వ్యవసాయం తత్సంబంధమైన అంశాలలో ఆధునిక పద్ధతులు బాగా తెలిసిన ఒక ఎక్స్టెన్షన్ స్పెషలిస్టు ఉంటారని వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి పత్రికా ప్రకటన తెలియ జేస్తున్నది. కొత్తగా అభివృద్ధిపరచిన రకాలు ఎలా పండుతున్నది, వ్యవసాయంలోని అభివృద్ధి పరచిన పద్ధతులను వారు రైతుల పొలాలలో ప్రదర్శిస్తారు.

రైతుల సమస్యలను బాగా అవగాహన చేయడానికి యీ కార్యక్రమం ఉద్దేశింపబడిందని ఆ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

—o:o—

ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం

పబ్లిసిటీ అధికారి విజ్ఞప్తి

కర్నూలు, మే 8: ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం అత్యవసరమని, కుటుంబ నియంత్రణ వంటి పాటిలో వ్యక్తిగత సహకారం అవసరమని ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టర్ శ్రీ రామన్ మొన్న యిక్కడ పేర్కొన్నారు.

మొన్న పాయంత్రం యిక్కడ మహిళా సమాజం 36 వ వార్షికోత్సవ సభలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

రేడియో, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియజేసే సాధనాలని ఆయన అన్నారు.

కొన్ని చలన చిత్రాలను మహిళా సమాజం వంటి సమాజంలోని కొన్ని వర్గాలకు ముందుగానూహించి వారి అభిప్రాయాలు తెలుసుకొనడం జరుగుతుందని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ అభిప్రాయాలను ఒప్పుకొని తీరవలసిన పని లేదని, వారి అభిప్రాయాలను యితరులు కూడా వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు.

మహిళా సమాజం అధ్యక్షురాలు శ్రీమతి కాథరిన్ జాన్సన్ స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీమతి జాస్మిన్ వార్షిక నివేదిక చదివారు (స్వ. వి.)

ప్రభుత్వ పథకాల అమలుకు ప్రజల సహకారం

కర్నూలు, మే 8: ఆహార కొరత అధిగమించడానికి రైతులు రసాయనిక ఎరువులు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించి ఆహార ధాన్యాల కొరకు విదేశాలపై ఆధారపడ వలసిన అవసరం లేకుండా చేయాలని ఫీల్డ్ పబ్లిసిటీ డైరెక్టర్ శ్రీ రామన్ యిక్కడకు 15 మైళ్ళ దూరంలో గల అప్పోరపకల్లులో మొన్న రసాయనిక ఎరువుల విస్తరణ దినోత్సవాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

కర్నూలు సమితి అధ్యక్షుడు శ్రీ రామురెడ్డి ఆక్టోబర్ నవ్యాసం చేస్తూ, ఎరువుల వస్తువు ధరలు సామాన్య రైతులకు అందుబాటులో లేవని, అందువల్ల వాటి ధరలు తగ్గించాలని అన్నారు. బుణాలను ఎరువులను సకాలంలో యివ్వాలని ఆయన కోరారు. (స్వ. వి.)

—:o:—

దైనందిన జీవితాన్ని ప్రతిబింబించే నాటకాలు

మంత్రి శ్రీ మస్తాన్ విజ్ఞప్తి

అంబాజీపేట, మే 8: నాటక కళాభివృద్ధికి పరిషత్తుల ద్వారా ప్రోత్సాహమియ్యాలని, ప్రజలలో నైతిక ధర్మాలతోపాటు లలిత కళలపట్ల అభిరుచిని కల్పించాలని, ప్రజల దైనందిన జీవితాన్ని ప్రతిబింబించేలా తెలుగు నాటకాలు, ముస్కుంటు విధిగా రావాలని తూర్పు గోదావరిజిల్లా, గెద్దనాపల్లిలో శ్రీ పంతం పద్మనాభ నాటక కళాపరిషత్ నాటక పోటీలకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్ర పంచాయితీరాజ్య శాఖామంత్రి శ్రీ తోట రామస్వామి చెప్పారు. పరిషత్ కార్యదర్శి శ్రీ పంతం ఉమామహేశ్వరరావు స్వాగతం పలికారు. శాసనసభ్యుడు శ్రీ పంతం కాపురాజు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. సూర్యనారాయణ, రచయిత శ్రీ పి.వి. రమణ, శ్రీ పంతం పద్మనాభం (మాజీ శాసనసభ సభ్యుడు) నాటక రంగాభివృద్ధికి ప్రజలలో పాటు ప్రభుత్వంకూడా సహకరించాలని అన్నారు.

ఈ పోటీలు 5 రోజులపాటు జరిగాయి. ఏడు నాటకాలు ప్రదర్శించబడ్డాయి.

బహుమతి ప్రదానోత్సవ సభకు, సత్యం శంకరమంచి అధ్యక్షత వహించారు.

ఆంధ్ర యూనివర్సిటీ స్టేజి డైరెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు సభను ప్రారంభించారు. శ్రీ గొల్లపూడి మారుతిరావు, ప్రజలలో ఔత్సాహిక నాటకకళ పట్ల అభిరుచి కలిగినప్పుడే ఆధునిక నాటకం జీవించగలదని అన్నారు.

కార్యదర్శి శ్రీ పంతం ఉమామహేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ పంతం పద్మనాభం బహుమతి ప్రదానం చేశారు.

విజయవాడ రసన సమాఖ్యవారి కనకపుష్పరాగం నాటకాన్ని ఉత్తమ నాటక ప్రదర్శనంగా ఎన్నుకుచేసి, రు. 1000 లు ప్రథమబహుమతినిచ్చారు. ఉత్తమరచనకుగాను ఈ నాటక రచయిత శ్రీ రామునకు రూ. 250 లు బహూకరించారు.

ద్వితీయ బహుమతి రూ. 500 లను జెంసెడ్‌పూర్ కళల సమితి వారి మాట తప్పుకు నాటక ప్రదర్శనకు ఇచ్చారు. నాటక రచయిత శ్రీ ఆర్.వి. చలంకు ద్వితీయ బహుమతి క్రింద రూ. 150 లు బహూకరించారు. కన్సోలేషన్ బహుమతిగా రూ. 116 లు విశాఖపట్టణం రావుజీ ప్రెడక్షన్స్‌వారి అరణి నాటకానికి బహూకరించారు. పై బహుమతులుగా ప్రదర్శించిన ప్రతి నాటకానికి రూ. [illegible] పరిషత్ బహుమానంగా ఇచ్చారు.

హైదరాబాద్‌లో రామాలయం

శిలాన్యాసానికై విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 8 హైదరాబాద్‌లో రామాలయ నిర్మాణానికి విరాళాలివ్వవలసిందిగా హైదరాబాద్ రామాలయ పునరుద్ధరణ సంఘం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఆగస్టు 18వ తేదీన కొందరు విద్యార్థులు ఒక జాతీ స్థలంలో శ్రీరామ భూమి సిద్ధం చేసుకుంటుండగా శ్రీరాముని విగ్రహాలు లభ్యమైన సంగతి తెలుసుకున్నారు అని విదితమే. ఈ విగ్రహాలు తెవంశల సంవత్సరాలకు పూర్వమువి అని తేలింది. ఆ పవిత్రాస్తులు యిప్పుడు తాత్కాలికంగా పాత్రలో వుంచబడ్డాయి. దేవాలయ నిర్మాణ వ్యవహారాలు చూసేందుకు 19 మంది సభ్యులతో ఒక సంఘం ఏర్పాటయింది.

ఈ పునరుద్ధరణ సంఘం దేవాలయ నిర్మాణం నిమిత్తం బృహత్ పథకాలు రూపొందించింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. రామా రావు, శాస్త్రిరెడ్డి ఏప్రిల్ 19వ తేదీన శంకుస్థాపన జరిపారు. దేవాలయ నిర్మాణానికి రెండు లక్షల రూపాయిలు సమీకరించాలని నిర్ణయించబడింది.

ఆకర్షణంలో గాని, వస్తు రూపంలోగాని విరాళాలివ్వవచ్చునని సంఘం ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది. ఈ విరాళాలు శ్రీ పి. జగన్నాథాచార్యులు, రిటైర్డ్ జడ్జి 219—3 ఆర్‌టి, హైదరాబాద్ కాలనీ అన్న చిరునామాకు గాని, సంఘం కోశాధికారి అయిన శ్రీ ఎస్. శ్యామసుందర్‌రావు, 120—3 ఆర్‌టి, హైదరాబాద్ కాలనీ అన్న చిరునామాకు గాని పంపవచ్చు. నూట పదహార్లు, వెయ్యి నూట పదహార్లు, 5116 రూపాయలు విరాళాలుగా యిచ్చిన వారిని పరుసగా పోషకులు, రాజపోషకులు, మహారాజ పోషకులుగా గౌరవించి, దేవాలయ ఆవరణలో వారిపేర్లు వ్రాయించడం జరుగుతుంది.

—:o:—

ఈశత్ నగర్‌లో ఇ. ఎస్. ఐ. బ్రాంచి ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: సనత్‌నగర్ ఇ. ఎస్. ఐ. ఆసుపత్రిలోని ఒక అసిస్టెంట్ సర్జన్‌సు క్రింది హోదాకు తగ్గించడం వల్ల వ్యతిరేకంగా ఆసుపత్రి వైద్య ఉద్యోగులు ఆసుపత్రి ముందు ప్రదర్శన ప్రారంభించారు.

ప్రాంతీయ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ స్థాయిలో సూపరింటెండెంట్‌లో జరిపిన సమీక్షా సమావేశంలో జరిగిన నిర్ణయాన్ని పాటించి ఆ వ్యక్తిని ప్రమోట్ చేయడం జరిగిందని, కాని సూపరింటెండెంట్ ఎలాంటి నిబంధన లేకుండానే సీనియర్ ఉద్యోగినిపరిచి అత్యంత జూనియర్ ఉద్యోగులను ప్రమోట్ చేశారని, ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం తెలియజేసింది.

ఇ. ఎస్. ఐ. ఉద్యోగులకు మద్దతుగా మెంటల్ ఆసుపత్రి ఉద్యోగులు కూడా నేడు ప్రదర్శన జరిపారు.

—:o:—

ముదినేపల్లిలో అగ్నిప్రమాదం

గుడివాడ, మే 8: ఇక్కడకు 10 మైళ్ల దూరంలో గల ముదినేపల్లిలో నిలరాత్రి 12—30 గంటలకు అగ్నిప్రమాదం సంభవించి 13 పాకలు కాలిపోయి అయినవి. దాదాపు 50 వేల రూపాయలు నష్టం వుంటుందని తెలుస్తోంది.

తగులబడి పోయినవాటిలో ఒక హోటలు, ఒక దుకాణం కూడా కలవని తెలుస్తోంది.

స్థానిక అగ్నిమాపక దళం వారు శ్రీ కె. వి. నారాయణరావు ఆధ్వర్యాన మంటలు ఆర్పివేశారు. (స్వ. వి.)



'ఎక్స్పో 70' ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా ఉన్న భారత్ ప్రదర్శనశాల. రోజూ 50, 60 వేలమంది ఈ ప్రదర్శనను తిలకిస్తున్నారు.

మద్యనిషేధం పటిష్టంగా అమలు

లోక్ సభలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 7: జాతీయ స్థాయిలో మద్యనిషేధాన్ని అమలు జరపాలని లోక్‌సభలో ఉభయ పక్షాలకు చెందిన పలువురు సభ్యులు నేడు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

మద్యనిషేధాన్ని అమలు జరిపేటట్టు రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి చేయడానికి రాజ్యాంగాన్ని సవరించాలని కూడా డి. ఎం. కె. సభ్యుడు శ్రీ ఎస్. కందప్పన్ కోరారు.

స్వాతంత్ర్యం లభించిన తర్వాత మద్య నిషేధం ఆవశ్యకతను కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం గట్టిగా నొక్కి చెబుతున్నప్పటికీ, మద్య నిషేధం అమలు విషయంలో కాంగ్రెసు ప్రభుత్వం వైఖరి అందుకు అనుకూలంగా లేనందుకు పెక్కు మంది సభ్యులు విచారం వ్యక్తపరచారు.

మద్యనిషేధంపై "టెక్‌చంద్" సంఘం నివేదికపై చర్చను శ్రీ మనుభాయ్ షాకోల్ (సంస్థా కాంగ్రెసు) ప్రారంభిస్తూ, మద్య నిషేధం విజయవంతం అయేట్టు చూడవలసిన ప్రధాన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని అన్నారు.

మద్యనిషేధం వల్ల ఎక్సయిజు ఆదాయం తగ్గిందన్న వాదం వాస్తవం కాదని ఆయన అన్నారు. మద్యనిషేధాన్ని అమలు జరుపుతున్న గుజరాత్, తమిళనాడులు ఈ కారణంగా నష్టపోవడం లేదని, ఎక్సయిజు ఆదాయం వల్ల వచ్చే నష్టం, అమ్మకం పన్నుఆదాయం వల్ల భర్తీ అవుతుందని ఆయన అన్నారు.

"టెక్‌చంద్" సంఘం నివేదిక 1964 జూన్‌లో సభలో ప్రవేశపెట్టబడినా, నేటి వరకుఅదిచర్చకురాలేదని ఆయన పేర్కొంటూ మద్యనిషేధం పట్ల ప్రభుత్వం ఉదాసీన వైఖరిని ఆయన విమర్శించారు.

కొత్త కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎ. ఎస్. సైగల్ మాట్లాడుతూ మద్య నిషేధం పట్ల తన సుముఖతను వ్యక్తం చేశారు.

శ్రీ కందప్పన్ (డి. ఎం. కె) మాట్లాడుతూ సమర్థంగా అమలు జరగడంలేదు కనుక మద్యనిషేధం రద్దు చేయాలన్న వాదం చాలా వింతగా ఉన్నదన్నారు. ఇదే పద్ధతి అయితే దొంగతనాలు దేశమంతటా తరుగుగా జరుగుతూనే ఉన్నాయి కనుక దొంగతనం శిక్షించే శాసనాలు రద్దు చేయాల్సి ఉంటుందన్నారు.

264 సిఫార్సులలో కూడిన "టెక్‌చంద్" సంఘం నివేదికను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించాలనీ, దీనిని వివిధ భాషలలోకి అనువదించి, దేశ వ్యాపితంగా పంపిణీ చేయాలని ఆయన సూచించారు.

—:o:—

మోహన్ టెకీస్ బ్యూరోస్ లిమిటెడ్ విజయవాడ డిపో ప్రారంభోత్సవం

విజయవాడ, మే 8— విసిగిపోయి అలసిపోయిన జీవితానికి విశ్రాంతి, హుషారిచ్చేందుకు మద్యపానం అవసరమేకాబట్టి అప్పుడప్పుడు త్రాగుడు అనివార్యం. అంతమాత్రంచేత మధుపానికి దాసులై త్రాగుబోతులు మాత్రం కాకూడదులని రెక్రియేషన్ కర్నల్, పద్మశ్రీ వి.ఆర్. మోహన్‌కు ప్రొఫెసర్ అసిస్టెంట్ శ్రీ ఎస్. ఎల్. బహల్ నేడిక్కడ ప్రకటించారు.

మద్యపానం చేయటం ఇటీవల వచ్చిందేమీ కాదని భారత దేశంతో సహా ప్రపంచమంతటా అనాది కాలంనుండి వుంటూనే వున్నదని శ్రీ బహల్ స్పష్టం చేశారు.

మహాత్మాగాంధి మద్యపానం నిషేధాదని ప్రచారం చేసినా, ప్రభుత్వాలు నిషేధ నిషేధం అనులు పరిచినా ఒక్క ఢిల్లీ నగరంలోనే మద్యపానం పై బిల్లు సంవత్సరానికి 650 కోట్లు దాటుతుందని అందులో 139 కోట్లు ప్రభుత్వానికి ఆదాయమని శ్రీ బహల్ వివరించారు.

ప్రసిద్ధ కమ్యూనల్ కార్పొరేషన్‌వారు స్థాపించబడిన పెప్సీ మీకిన్ బ్యూరోస్ లిమిటెడ్ వారి విజయవాడ శాఖకు శ్రీ బహల్ ఈరోజు ఉదయం ఇక్కడ కాంగ్రెసుఆఫీసు రోడ్డులో ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో 115 సంవత్సరాల క్రితం ప్రారంభమయిన మోహన్ టెకీస్ బ్యూరోస్ పరిశ్రమ అభివృద్ధిని వివరిస్తూ మోహన్ లస్ మొహాఫిస్ ఫిల్మ్ ప్రదర్శన కూడా ఏర్పాటు చేయబడింది. అత్యంత ఆధునిక పద్ధతులలో శాస్త్రీయ పద్ధతులతో నిర్వహించబడుతున్న ఈ పరిశ్రమ ప్రపంచ ప్రఖ్యాతి పొందినట్లు ఈ సందర్భంలో ప్రకటించబడింది.

ప్రసిద్ధ కమర్షియల్ కార్పొరేషన్ తరపున శ్రీ ఎస్. ఎస్.ఎ. ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

బీదలకు బంజరు పంపిణీ

తాలూకా స్థాయి సంఘాల ఏర్పాటు

మంగళగిరి, మే 8— భూములు లేని బీదలకు బంజరు భూమిని పంచి పెట్టడానికి ఇళ్ల స్థలాల పంపిణీకి తాలూకా అసైన్‌మెంటు సంఘాలు ఏర్పాటయినాయని గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ సి. రాజనరసింహం యిక్కడకు వాలుగు మైళ్ల దూరంలో గల నిరుకొండలో రైతుల సభలో ప్రసంగిస్తూ చెప్పారు. హరిజనులకు యిళ్లు కట్టుకోవడానికి నూరురూపాయిలు చొప్పున యిస్తారనారు. హరిజన వాడలలో పాఠశాలలు, రోడ్లు, వైద్య సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు.

రాష్ట్రంలో పైపునర్ యిరిగేషను సౌకర్యాలను ప్రభుత్వం పెంపొందిస్తుందని మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి చెప్పారు. యువ్య మంత్రిని బలపరచవలసిందిగా ప్రజలకు లంబిన విజ్ఞప్తి చేశారు. తెలంగాణా వేర్పాటు ఆందోళనకు ప్రజల మద్దతు లేదనారు.

సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. రోడ్ల నిర్మాణం చేబూనుతామని త్వరలో పూర్తి కావిస్తామని చెప్పారు.

శాసనసభ్యుడు, ఎ.పి. భూమితనఖ బ్యాంకు అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రసంగిస్తూ రైతులకు బ్యాంకు వారు 24 కోట్ల రూపాయిలబుణం యివ్వనున్నట్లు చెప్పారు.

సర్పంచ్ శ్రీ జి. సుబ్బారావు మంత్రులకు వినతిపత్రం సమర్పించారు. నిరుకొండ గ్రామానికి ఎయిరుగుప్పారుదల సౌకర్యం కావలసిన అవసరాలను పేర్కొన్నారు.

శ్రీజి. గంగాధరరెడ్డి, శ్రీ ఎస్. జోసెఫ్, శ్రీ జి. కనకయ్యలు ప్రసంగించారు. బి.డి.ఒ. శ్రీ కె. వి. హరికృష్ణదాసు, డి. పి. ఆర్. శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తిలు మంత్రుల వెంట ఉన్నారు.

న్యూయార్క్, మే 8: రక్షణ వ్యయం తగ్గించుకొనడానికి భారత్ సుముఖత తెలిపింది.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఊథాంట్ పంపిన లేఖకు భారత ప్రభుత్వం సమాధానం పంపుతూ, పై విధంగా తెలియజేసింది.

షా సంఘం సిఫారసులపై ప్రభుత్వం నిర్ణయం

వచ్చే వారంలో ప్రకటన: మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 8: పెట్రోలియం ఉత్పత్తుల ధరలకు సంబంధించిన శాంతిలాల్ షా సంఘం సిఫారసుల పై ప్రభుత్వ నిర్ణయం వచ్చేవారం ప్రకటిస్తారని లోక్‌సభలో పెట్రోలియం రసాయనాల సహాయమంత్రి శ్రీ డి. ఆర్. చవాన్ పేర్కొన్నారు.

బిల్లు పై చర్చను ఆయన ముగించారు.

స్వదేశీ ముడి పెట్రోలియం వనరులు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం ఆదుర్దాతో ఉన్నదని శ్రీ చవాన్ చెప్పారు. 1973—74 నాటికి పెట్రోలియం ఉత్పత్తులు 340 లక్షల టన్నుల మేరకు అవసరం ఉంటుంది. చమురు సహజ వాయువుల సంధానం చమురు అన్వేషణను వెమ్మదిగా సాగిస్తుంది. శాఖ విధానాలను, కార్యక్రమాలను కూడా సభ్యులు చర్చించారు.

బిల్లు తృతీయ పఠనంలో శ్రీ మధు లిమాయే (ఎస్. ఎస్. పి.) శ్రీ లోబో ప్రభు (స్వ) శ్రీ ఎస్. ఎం. బెనర్జీ (ఇం) శ్రీమతి తారకేశ్వరీసిన్హా (ఇ. కాం) శ్రీ డి. ఎన్. తివారి (అ. కాం) శ్రీ బిజభూషణ్‌లాల్ (జ. సం) చర్చలో పాల్గొన్నారు.

చమురు గొట్టాలు వేసే కార్యక్రమంలో గల అవకతవకల విషయమై శ్రీ లిమాయే పేర్కొన్నారు. ఆ విషయం ప్రస్తావిస్తూ రావు సంఘం నివేదికను మంత్రిత్వశాఖ వారు పరిశీలిస్తున్నారని శ్రీ చవాన్ అన్నారు. పేర సంస్థల పై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.

రు. 500 లు అంతకు తక్కువ జీతం గల పదవులకు శాఖ కిందగల సంస్థలలో రిక్రూట్‌మెంటు చేసే సందర్భంలో స్థానిక ప్రజలకు ప్రత్యేకత యివ్వాలని ఆదేశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు.

—:o:—

రాజమండ్రిలో లెనిన్ శతజయంతి

రాజమండ్రి, మే 8: పట్టణ కమ్యూనిస్టు సమితి (డాంగే వర్గం) ఆధ్వర్యాన లెనిన్ శతజయంతి సభ ఆంధ్ర కేసరి లోహ విగ్రహం వద్ద—జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్లపూడి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది.

లెనిను మహా మేధావి, ప్రపంచంలో కనీవినీ ఎరుగని విధంగా విజయవంతంగా విప్లవము నడిపి ఒక కొత్త సూర్యుడు ఆవిర్భవించినట్లుగా ఆశ్చర్యజనకంగా చూపించిన కార్యదక్షుడని, సర్వశ్రీ ముళ్లపూడి వీరభద్రబ్రహ్మానందం, డాక్టర్ ఎ.వి. నాగేశ్వరరావు, కొవ్వూరి రంగరాజు, పాతుకూచి సూర్యనారాయణమూర్తి, పాలకోడేటి సూర్యప్రకాశరావు, చిట్టూరి ప్రభాకరబాబు, బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి ప్రభృతులు తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. (స్వ.వి.)

కావలెను

ఇండస్ట్రియల్ ప్రొమోషన్ ఎక్స్‌టెన్షన్ అమ్మకమునకు ఆకర్షణీయమైన కమిషన్ పద్ధతిమీద యిండియాలోని అన్ని ముఖ్య పట్టణములలో ప్రతినిధులు కావలెను. యింగ్లీషు తెలిసియుండి పూర్తికాలం పని చేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల విషయం ఆలోచింపబడును. పూర్తి వివరములతో వ్రాయండి. Advertiser (PR), C/o F. D. Stewart P. Ltd., 19, Hamam Street, Bombay—1.

కావలెను

ఆర్టిలరి సర్వెంట్—మిడ్‌వైఫ్ శిక్షణ

కుటుంబ నియంత్రణ పథకము క్రింద భారతప్రభుత్వమువారే ఆంధ్రమహిళా వర్కింగ్ హోమ్, మద్రాసు—28 నందు తెలుగులో నడుపబడు సైశిక్షణ పొందకోరు అభ్యర్థినులనుండి నిర్ణీతఫారములో దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ తేదీ 1—8—70 మరియు 1—12—70 నుండి ప్రారంభింపబడి 2 యేండ్ల కాలం యివ్వబడును. అర్హతలు: కనీసముగా 8వ తరగతి/స్టాండర్డు ఉత్తీర్ణులై యుండుటా, తేదీ 31—7—70 నాటికి 17 సంవత్సరముల వయస్సు పూర్తి అయి ఉండవలెను. ప్రాస్పెక్టసు మరియు నిర్ణీత దరఖాస్తుఫారంకొరకు రు. 5/—(పదు రూపాయలుమాత్రం) మణియార్డరుద్వారా చెల్లించి సైవర్కింగ్‌హోమ్ మెడికల్ సూపరింటెండెంటునుండి పొందవచ్చును. నిర్ణీతఫారములో దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది 30—6—70.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ శాఖ ప్రొక్యూర్‌మెంట్ వింగ్

టెండరు నోటీసు

నెం. 10/SE (T) /69—70 కి

సవరణ నోటీసు నెం. 2

అయిటం నెం. 1, అనగా నాగార్జునసాగర్ ఎడమ మెయిన్ కాలువ కి.మీ. 133.57 (మైలు. 83/0) వద్ద ఈత్తరేణి మాధవరం కాలువకు అడ్డముగా అక్వీడెక్టు నిర్మించు పనికి, సీలువేసిన టెండర్లు అందుకొను ఆఖరు తేది 10—6—1970 మ. 3 గంటలవరకు పొడిగించబడినది.

టెండరు షెడ్యూల్లకొరకు దరఖాస్తులు తేది 25—5—70 వరకు అంగీకరించబడును. టెండరు షెడ్యూళ్ళు తేది 1—6—70 నుండి వెన్నయిచేయబడును.

ఇతర షరతులన్నియు అసలు టెండరు నోటీసు నెం. 10/SE/(T) 69—70 లో తెలిపిన విధముగా నుండగలవు.

(సం) సి. శేషవరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు సి డబ్ల్యు.డి.
ఎన్.ఎస్.సి. వర్కిల్, చీకులపల్లి.

తేది 1—5—1970 ఇమ్మనిపస్టు.

పూలపల్లి గ్రామపంచాయతి - టెండరు నోటీసు

నర్సాపురం తాలూకా పూలపల్లి గ్రామ పంచాయితీకి యీ క్రింది వస్తువులు వస్త్రాలు చేయుటకు, పనులకు సీలువేసిన టెండర్లు పంచాయితీ కార్యనిర్వాహక ఉద్యోగికెక్కడబడుచున్నవి. సదరు టెండర్లు 18—5—1970 తేదీ పాయంత్రము గం. 4—00 లు వరకు తీసుకొనబడును. అదేరోజు పాయంత్రము గం. 4—30 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు చెల్లించినవారి టెండర్లు, సకాలములో రాని టెండర్లు ఎట్టి పరిస్థితిలోను స్వీకరించబడవు. పూర్తి వివరములకు, టెండరు షెడ్యూలులకు సీలువేయుకాలమందు పూలపల్లి గ్రామపంచాయితీ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

వ. నెం.	వస్తువుల వివరము	కావలసిన సంఖ్య	ధరావతు మొత్తం
1.	4' పొడవుగల ట్రిల్లరసెంటు లైట్లు	25	
2.	40 వాట్సు స్క్రూటైపు మరియు బిన్ టైపు ఎలక్ట్రిక్కు బల్బులు 250 వోల్టు	360	రు. 75/—
3.	ట్రిల్లరీసెంటు లైటు స్టార్టర్లు.	12	
4.	బ్లీచింగు పౌడరు 50 kg. డబ్బాలు.	200 kg.	
5.	పటిక (మంచిరకము.)	100 kg.	రు. 25/—
6.	రు. 2150.00 లు విలువ గల మూడు వనులకు (లెట్రిన్లలో యిసుక పోయుట. పక్కా డ్రయిన్లపై స్లాబు వేయుట)		5% చొప్పున

గ్రామ పంచాయితీ ఆఫీసు, పూలపల్లి. తి 4—5—1970 } సం, కొండూరి శ్రీరామచంద్రమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

దక్షిణ రైల్వే - గుంతకల్లు డివిజన్

టెండరు నోటీసు నెం. G/TP 68/P & G/TP 7/P

గుంతకల్లు డివిజనందు యీ క్రింద వివరించిన కంట్రాక్టులకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

షెడ్ పేరు	పని వివరము	కంట్రాక్టు కాలపరిమితి	టెండరు సుమారు విలువ	ఎర్నెస్టు మని
ధర్మవరం	స్టోయల్ హాండ్లింగ్ కంట్రాక్టు	తేది 20—6—70 నుండి 31—3—72	రు. 26,000/—	రు. 1300/—
"	బూడిద పర్యవేక్షణ చేయుట మరియు సుపర్‌విజన్ యేరుటకు కంట్రాక్టు	తేది 1—6—70 నుండి 31—3—71 వరకు	3,500/—	175/—
పాలం	—,—	తేది 1—6—70 నుండి 31—3—71	5,700/—	285/—

i) టెండరు ఫారముల జారీకి ఆఖరు తేది: 25—5—70
ii) ఎర్నెస్టు మని చెల్లించుటకు ఆఖరు తేది: 26—5—70
iii) టెండర్లు అందుకొనుటకు ఆఖరు తేది: 26—5—70 సా. 3 గంటలకు
iv) టెండర్లు తెరువు తేది వేళ: 26—5—70 సా. 4 గంటలకు

ఎర్నెస్టు సొమ్మును డివిజనల్ పే మాస్టర్, గుంతకల్లు లేక సీనియర్ క్యాషియర్, దక్షిణ రైల్వే మద్రాస్ వారికి చెల్లించవలెను.

టెండరు (యితరులకు మార్చుగూడదు) సెట్టు ఒకటికి రు. 5/— (అయిదు రూపాయలు మాత్రం) పైన తెలుపబడిన తేదీన లేక అంతకు ముందుగా చెల్లించి పొందిన్నట్లు రశీదు చూపి పరిచి డివిజనల్ సూపరింటెండెంట్, (మెకానికల్) దక్షిణ రైల్వే గుంతకల్లు వారి ఆఫీసునుండి పొందవచ్చును. ఇతర వివరములు టెండరు ఫారములందు తెలుపబడియున్నవి.

గుంతకల్లు, 16—4—70. } డివిజనల్ సూపరింటెండెంటు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 19

Applications are invited for undermentioned posts. Age as on 1.1.1970 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from East Pakistan, repatriates from Burma and Ceylon and for persons who migrated from East African countries of Kenya, Uganda and the United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and to repatriates from Burma and Ceylon who migrated on or after the 1st June, 1963 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available, and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 8th June, 1970 (22nd June, 1970 for applicants from abroad and for those in the Andaman & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Posts at S. Nos. 1 and 13 temporary but likely to be made permanent. Posts at S. Nos. 4, 8, 12 and 14 temporary but likely to continue indefinitely. Post at S. No. 6 temporary but likely to continue on long term basis. Posts at S. Nos. 2, 3, 7, 8, 10 and 11 temporary but likely to continue. Post at S. No. 9 temporary.

Post at S. No. 5 and two posts at S. No. 8 reserved for Scheduled Castes candid

పశ్చిమ గోదావరి జిల్లాలో పలువురు కాంగ్రెస్‌వాదులపై జిల్లాకాంగ్రెస్‌చే క్రమశిక్షణచర్య

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మే 8 : వ్యవస్థా కాంగ్రెసులో సహకరిస్తున్నదనే కారణంవలన, కొంతమంది జిల్లా కాంగ్రెసు సభ్యులపైనా, రాష్ట్ర కాంగ్రెసుసభ్యులపైనా క్రమశిక్షణ చర్య తీసుకొంటూ, పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు కార్యవర్గంవారు గత గురువారం జరిపిన సమావేశంలో తీర్మానించారు. సమావేశానికి జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ చెకూరి వెంకట్రామరాజు అధ్యక్షత వహించారు.

పెదపాడు నియోజకవర్గం నుంచి రాష్ట్ర కాంగ్రెసు సభ్యునిగా ఎన్నుకొనబడిన శ్రీ గారపాటి చిన కనకయ్య "కాంగ్రెసు వ్యతిరేక విధానాలవలంబించిన కారణంగా వారిని రాష్ట్ర కాంగ్రెసు సభ్యునిగా తొలగింపవలసినదిగాను, వారి స్థానే శ్రీ మాగంటి సీతారామదాసు (తాళ్ళురు)ను రాష్ట్ర కాంగ్రెసుసభ్యునిగా నియమించవలసిందిగా రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారిని సిఫార్సు చేశారు.

జిల్లా కాంగ్రెసు సభ్యులుగా ఉన్న శ్రీ శిర్ల బ్రహ్మయ్య, శ్రీ కొమ్మా రామచంద్రరావు, శ్రీ కతిరిండి సత్యనారాయణరాజు, శ్రీ ఉద్దరాజు సూరరాజులను, పై కారణంవల్ల, వారి సభ్యత్వములనుండి తొలగించి, వారి స్థానే శ్రీ మామిళ్లకొట్టన్, శ్రీ కోసూరి రామారావు, శ్రీ బూరుగుపల్లి సత్యనారాయణ, శ్రీ పోలిసెట్టి వీరాస్వామిగార్లను జిల్లా కాంగ్రెసు సభ్యులుగా నియమించారు.

జిల్లా కాంగ్రెసు సభ్యులైన శ్రీ జె.వి.ఎల్. నరసింహారావు వ్యక్తిచెందినందున వారి పోదరులకు ఆ సభ్యత్వము ఇచ్చారు.

జిల్లాలోని మెరక ప్రాంతములలో ఎట్ట గూడెం, చింతలపూడి, కామవరపుకోట, జంగారెడ్డిగూడెంలలో విద్యుత్కేంద్రాలు నెలకొల్పి నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ, అక్కడ రైతులకు విద్యుత్తు సరఫరా చేసే సామానులు అందజేయకపోవటవలన రైతులు ఇబ్బందికి లోనగుచున్నారు గనుక వెంటనే ఆ సామగ్రి సరఫరా చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

ప్రతి తాలూకా ముఖ్య పట్టణములో ఉన్న వెనుకబడిన తరగతుల బాలబాలికల వసతి గృహాలకు ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు తీసుకొనవలసిందిగా కోరారు.

రాష్ట్రంలో బంజరు భూముల పంపిణి కార్యక్రమం చురుకుగా సాగిస్తున్నందుకు ప్రభుత్వాన్నభినందిస్తూ, ఈ జిల్లా మెట్ట ప్రాంతములలోని పనికిరాని అడవిభూములకు సాగు లాయకు బంజర్లుగా మార్చి పేదలకు, రాజకీయ బాధితులకు పంచిపెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి గూడెం తాలూకాలో, చినసాంద్రకొలను, పెద ఎండ్రికొలను, దేవర గోపవరం, బయపేపల్లి తోకలపల్లి అప్పారావుపేటలలోని రైతులు, పంపిన విజ్ఞప్తి పరిశీలించి, వారికి నీటిసరఫరా భూముల పంపకంలో జరిగినవన్న అన్యాయములను సమగ్రంగా వివరించి, జిల్లా కాంగ్రెసుకు, రాష్ట్ర కాంగ్రెసుకూ విదేశక పంపవలసిందిగా సర్వశ్రీ వీరమాచనేని వెంకట నారాయణ చేకూరి వెంకటరామరాజు, పరకాల శేషావతారంగార్లలో ఉపసంఘం నియమించారు.

కాంగ్రెసు సభ్యత్వము చేర్పించేందుకు జూన్ నెలాఖరు గడువుగా రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించినదని, అయితే రాష్ట్రమంతా జూన్ నెలలో పంచాయితీ ఎన్నికల సంరంభంలో మునిగి ఉండే దృష్ట్యా ఆగస్టు, సెప్టెంబరు నెలాఖరు వరకూ పొడిగింపవలసినదిగా కోరారు.

—:o:—

మణిలా, మే 8— మణిలా నుంచి బాంకాంకు వెళ్ళే విమానానికి వెళ్ళాల్సిన ఒక చిన్న విమానం పైలట్ మరి ముగ్గురు ప్రయాణికులతో మణిలా వెలుపల ఒక ఇటికల కొండ, భవనంలోకి చొచ్చుకుపోయింది. 16 మంది దుర్మరణం పాలైనారు.

ఆ యిటికలో మరాడు కుటుంబాలుండేవన్నారు.

పసిఫిక్ ఏర్‌వేస్ కార్పొరేషనుకు చెందిన విమానం ఎట్లా కూలిపోయింది విషయం తెలియవు.

3వ తేదీన ఆంధ్రప్రదేశ్ సమాచార శాఖ మంత్రి శ్రీ అక్కిరాజు రామదేవరావు కాకినాడ ప్రెస్ క్లబ్‌లో ఉపన్యసించిన సందర్భముగా తీయబడిన ఫోటో చిత్రం. ఎడమనుండి కుడికి ప్రెస్‌క్లబ్ కార్యదర్శి శ్రీ రమణశ్రీ మరియు క్లబ్ అధ్యక్షులు శ్రీ తల్లాప్రగడ రామచంద్రరావు ఎం. పి., మంత్రి శ్రీ రామదేవరావుగారు.

"విదేశీతైలసంస్థలను జాతీయంచేయాలి"

—లోక్‌సభలో సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 8:

విదేశీ తైల సంస్థలను జాతీయం చేయాలని నిన్న లోక్ సభలో సభ్యులు కోరారు

పెట్రోలియం (సవరణ) బిల్లుపై చర్చ సందర్భంగా ఈ విజ్ఞప్తి చేయబడినది.

శ్రీ గణేష్‌ఘోష్(సి.పి.ఐ.) శివచంద్రరూ (ఎస్.ఎస్.పి.)లు ఇరువురూ ప్రభుత్వం తైల కంపెనీలను జాతీయం చేయాలని కోరారు. ముడి తైలం ధరలను ప్రభుత్వం తగ్గించి నప్పటికీ ఈ మూడు కంపెనీలవారు విపరీతంగా లాభాలు పొందుతున్నారు అని వారు అన్నారు.

ఇండియన్ ఆయిల్ కంపెనీలోని ఉన్నత వర్గం వారితో విదేశీమూడు కంపెనీలవారు సంబంధాలు పెట్టుకున్నారని ఇండియన్ ఆయిల్ కంపెనీ మేనేజిమెంటును ఇంకా అభివృద్ధి చేయాలని శ్రీ ఘోష్ అన్నారు. ప్రభుత్వరంగంలోని కంపెనీలు పనిచేసే తీరుపై శ్రీ యోగేంద్రశర్మ తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. బరువైన కర్మాగారం విసర్జిత పదార్థాల మూలంగా గంగానదీ జలాలు కలుషితం అయిన సంఘటనపై దర్యాప్తు చేసిన సంఘం సిఫార్సు చేసిన మూడ నంను అమలు చేశామని పెట్రోలియంశాఖ సహాయమంత్రి డి.ఆర్. చవాన్ చెప్పారు.

—:o:—

దేవాలయాలలో విగ్రహాల చోరీ

గుడివాడలో ఒకనికి జైలు శిక్ష

గుడివాడ, మే 8 : గుడివాడ తాలూకాలోని ఏడు దేవాలయాలలో విగ్రహాలను, ఆభరణాలను దొంగిలించిన నేరంపై వాగాయలంకకు చెందిన భావిరి సన్యాసిలింగం అనే వీరాదికి అడిషనల్ జుడిషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేటు శ్రీ ఎం. కృష్ణమూర్తి మొన్న ప్రతి కేసుకు ఏడాది చొప్పున కఠిన శిక్షను విధించారు. ఈ శిక్షలను ఒకేసారి అనుభవించవలసి ఉన్నది.

బందరు డి.ఎస్.పి. పర్యవేక్షణలో గుడివాడ పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ పి. కృష్ణారావు, తాలూకా ఎస్.ఐ. శ్రీ ఎస్. పట్టాభిరామిరెడ్డిగారు కేసును దర్యాప్తు చేసి నేరస్థుని అరెస్టు చేశారు. స్వ. వి.

హరిజనుని నాలుకకు కత్తిరింపు

మార్క్సిస్టుల దారుణచర్య

పాల్ఘాట్, మే 8: కొలియక్కన్ అనే హరిజనుని నాలుకను మార్క్సిస్టుల గుంపు ఒకటి దారుణంగా కోసివేసినట్లు తెలియవచ్చింది. ఈ సంఘటన పున్నార్‌ఘాట్ దగ్గరలో గల పాలయికాల్ అనేచోట జరిగింది. ఆ హరిజనుని వయసు 55 సంవత్సరాలు. కొలియక్కన్‌ను పున్నార్ ఘాట్ ఆసుపత్రిలో చేర్చారు.

కొలియక్కను మార్క్సిస్టుల పార్టీ వదిలి కొత్త కాంగ్రెసులో చేరినందుకు ఆగ్రహంతో మార్క్సిస్టులు ఇందుకు పూనుకున్నారని చెప్పబడుతున్నది.

కొట్టారక్కర ఉప ఎన్నికలలో అచ్యుతమీనన్ గెలుపుపై జరిగిన వూరేగింపులలో శ్రీ కోయిక్కను పాల్గొన్నందుకు కూడా అతనిపై మార్క్సిస్టులు ఆగ్రహించి దారుణంగా కొట్టడం జరిగింది.

కరుణానిధి ఆరోగ్యం మెరుగుదల

మద్రాసు, మే 8— తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కోలుకుంటున్నారని నిన్న వైద్య ప్రకటనలో పేర్కొనబడింది.

శ్రీ కరుణానిధి ఎడమకంటికి ఇక్కడి ఆస్పత్రిలో ఆసుపత్రిలో గత గురువారం నాడు స్వల్పమైన శస్త్రచికిత్స జరిగింది.

క్రీడాంగం :

యంగ్ కాంగ్ పైకుస్తీపోటీలో రు 2 వేలు పందెం: సుచా ప్రకటన

విజయవాడ కుస్తీపోటీల తీరు

విజయవాడ, మే 8 : నిన్న సాయంత్రం ఇక్కడ జరిగిన అంతర్జాతీయ ఫ్రీస్టయిల్ కుస్తీ పోటీలలో ఆస్ట్రేలియా ఛాంపియన్ యంగ్‌కాంగ్‌కు, పాటియాలఛాంపియన్ టైగర్ సుచాకు మధ్య జరిగిన పోటీ అత్యంత ఉద్రిక్తతతో జరిగింది.

గత ఆదివారం సాయంత్రము వీరిద్దరి మధ్య జరిగిన పోటీలో ఇద్దరు కూడా అనేక పర్యాయాలు పోటు చేసినందున మధ్యలోనే పోటీ విరమింపజేసిన విషయము విదితమే.

నిన్న వీరిద్దరి మధ్య జరిగిన పోటీ విరామం లేకుండా ఎవరో ఒకరు విజయం సాధించేవరకు జరుగవలసిన పోటీ. మొదట యంగ్‌కాంగ్ ఒక పాయింట్ సాధించుకున్నారు. తర్వాత సుచా కూడా ఒక పాయింటు సాధించటంలో ఇద్దరు సమమయ్యారు. అటు తర్వాత ఇద్దరి మధ్య ఉద్రిక్తత బాగా పెరిగి పెనుగులాటలో ఇద్దరూ ఎరీనానుంచి క్రిందపడిపోయారు.

యంగ్‌కాంగ్ సుచాకంటే ముందుగా ఎరీనాలో ప్రవేశించినందుకు అతడు గెలిచినట్లు అంపైర్ ప్రకటించారు. కాని సుచా ఇందుకు అంగీకరించక, తమ ఇద్దరి మధ్య మళ్లీ పోటీ ఏర్పాటు చేయాలని రెండు వేల రూపాయలు పందెం కాసారు.

ఈ పోటీ రాగల ఆదివారం వుంటుందని నిర్వాహకులు ప్రకటించారు.

నిన్న జరిగిన మరి యొక పోటీలో పంజాబ్ ఛాంపియన్ హర్‌దమ్, బనారస్ ఛాంపియన్ మాన్‌సింగ్‌ను చిత్తుచేసి కొడించారు. ఈ పోటీ కూడా ప్రేక్షకులలో ఆసక్తి కలిగించింది.

చండీగఢ్ ఛాంపియన్ తర్లోక్‌సింగ్ హర్యానా ఛాంపియన్ బాబూసింగ్‌పై విజయం సాధించారు.

నిన్నటి కార్యక్రమంలో మొదటి పోటీ బెట్టీ జాన్‌సన్ నీగ్రో వస్తాదుకు, సిపిపేమ్ కుమారి జయలతకు జరిగింది. మొదటి రెండు రవుండ్లు డ్రా కాగా మూడవ రవుండులో బెట్టీ జాన్‌సన్ గెలుపొందింది. నాల్గవ రవుండులో జయలత మూర్ఖంగా అనేక పోటు చేయడంతో అంపైర్ అనేక పర్యాయాలు వార్నింగ్ లివ్వడం జరిగింది. ఇంతతో సమయము అయిపోవడంలో బెట్టి గెలిచినట్లు ప్రకటించారు.

రెండవ పోటీ కేరళ ఛాంపియన్ అజాద్, ఇండియన్‌కింగ్‌కాంగ్‌కుమధ్య జరిగింది. వీరిద్దరి పోటీ జనానికి చాల వినోదం కలిగించింది. ఇండియన్ కింగ్‌కాంగ్ పొట్టు చేయడంలో కింగ్ కాంగ్ పేరు నిలబెట్టాడు. అజాద్ అనేక నాకవుట్ చేయడంతో విజయం సాధించారు.

నిన్న కార్యక్రమము విజయవాడలో ఆఖరుదని నిర్వాహకులు మొదట ప్రకటించారు. కాని వస్తాదులు ఒకరితో ఒకరు ఛాలెంజి చేసుకోవడంతో తిరిగి ఆదివారం కూడా పోటీలు వుంటాయని వారు ప్రకటించారు.

మరొక ఆసక్తికరమైన విషయము బెట్టి జాన్‌సన్(స్త్రీ నీగ్రో వస్తాదు)వగవస్తాదులను ఛాలెంజి చేయడం. తర్లోక్ సింగ్ అందుకు తన సంసిద్ధత తెలియజేశారు. ఈ పోటీ కూడా ఆదివారం జరుగుతుందని నిర్వాహకులు చెప్పారు.

—:o:—

సిద్ధాంత విభేదాలు లేవు

పెండేకంటి ప్రకటన

న్యూఢిల్లీ, మే 8 : పార్టీలోని సహచరులతో తనకు సిద్ధాంత సంబంధమైన విభేదాలు ఏవీ లేవని సంస్థా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య నిన్న ఒక ప్రకటనలో తెలిపారు.

తన రాజీనామా ఉపసంహరణ వార్తను శ్రీ పెండేకంటి ధ్రువీకరించారు. "నా రాజీనామా గురించి కొన్ని పత్రికల్లో తప్పు ప్రచారం చేయబడ్డాయి. మైసూరు ఉప ఎన్నికలలో నేనూ పార్టీకి సంభవించిన పరాజయాల పట్ల నా వ్యథను వ్యక్తం చేయడమే నా రాజీనామా ఉద్దేశం. తన అపజయాలకు ఏదో తీవ్రమైన పొరబాటు జరిగి వుండాలి. అది అసత్యం కాదన్నండి, మరొక చెడ్డ కారణం కాదన్నండి. పార్టీలోని నా సహచరులతో నాకు ఎలాంటి సిద్ధాంత విభేదాలు లేవు. నా రాజీనామా గురించి నెల్లూరు సహచరులు ఆదుర్దాతో వాకబు చేశారు. వారు నా బాధలో పాలుపంచుకున్నారు మనం ప్రజాస్వామ్యానికి ఎదురైన తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవడాన్కి మనం మన బలాన్ని అంతా సమీకరించాలనే ఆతృతతో వారు వున్నారు అని శ్రీ వెంకట సుబ్బయ్య తన ప్రకటనలో వివరించారు.

ఆకాశవాణి

ఆదివారం, మే 10

హైదరాబాద్—ఎ

405.5 మీ

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమర వాణి 7.45 శంకరాచార్యులవారి సందేశం 7.55 సూక్తిముక్తావళి 8.30 జయలక్ష్మి తి సంతానం

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.15 బాలవినోదం 3.00 జ్యోతిరవతరణం—నాటిక

సా. 5.55 ప్రసారవిశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 ఇంద్రధనుస్సు 7.45 తరుణ భారతి 8.15 పరిచయం 8.25 ఈ మానవుపాట 8.30 మీకు కోరిన పాటలు 9.15 రాగం, తానం, పల్లవి 10.00 ధ్యానగీతి 10.35 జనగణమన.

హైదరాబాద్—బి

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగంధ సంగీత్ 7.00 వయోలిన్ 8.00 బచ్చేం కేలియే

మ. 2.00 చిత్రపట్‌సే 2.20 సుగంధ సంగీత్

రా. 8.00 సర్గం 8.30 శాస్త్రీయ సంగీత్ 9.00 చిత్రపట్‌సే 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మరిల్లు

మ. 11.45 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 రంగవల్లి 1.40 పసిడిపంటలు 2.01 ఎస్.సి. హెచ్. కృష్ణమాచార్యులు: వయొలిన్

సా. 6.30 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారిట్ 5.5 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 రాణి రుద్రమదేవి బుర్రకథ 7.15 పంటసీమలు 7.45 తరుణ భారతి 8.15 ఎస్. సూర్యనారాయణమూర్తి: క్లారినెట్ 9.15 రాగం, తానం, పల్లవి 10.00 హైదరాబాద్ వరె 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.30 నేటి కార్యక్రమ వివరణ 6.45 సంగీతామృతం 7.30 ఆకాశవాణి వాద్యగోష్ఠి 8.45 శ్రోతలు కోరిన పాటలు 9.30 గాత్రం 10.00 బాలా నారాయణమూర్తి: గాత్రం 10.30 హిందూస్థానీ సంగీతం

మ. 11.55 మానిల సెయిదిగల్ 12.00 గాత్రం 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 3.00 చిత్రగానం 3.30 సంక్షిప్త శబ్ద చిత్రం

సా. 4.30 గాత్రం, 8.00 గాత్రం 8.30 వాద్య సంగీతం 10.15 వాద్య సంగీతం 10.30 వీణ 11.00 జనగణమన.

చైనా-పాక్‌ల మధ్య వస్తు మార్పిడి వాణిజ్య ఒప్పందం

రావల్పిండి, మే 8: పాకిస్తాన్, చైనాల మధ్య వస్తు మార్పిడి ప్రాతిపదికపై 116 మిలియన్ రూపాయల విలువైన వస్తువుల మేరకు పరస్పరం మార్పిడి చేసుకొనే వాణిజ్యపు ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

పెకింగ్‌లో ఈ ఒప్పందంపై మే 5వ తేదీన సంతకాలు జరిగాయి.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు మార్కెట్

హైదరాబాద్, మే 8:

శ్రీ కె. జయప్రకాశరావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.

తెల్ల జొన్నలు	83—85
చట్టీ జొన్నలు	58—60
పచ్చ జొన్నలు	62—64
పసుపు	350—355
కందులు	108—112
ఎర్రకందులు	95—108
పెసలు	100—112
మినుములు	100—110
శనగలు	106—108
ఉలవలు	45.00—46.50
వెల్లనువు	40—55
నల్లలు	58—60
తయిదలు	50—51
వొక్కలొవులు	62—65
మిర్చి	430—525
చింతపండు	135—215
యెల్లిగడ్డ	110—190
ఉల్లిగడ్డ	25—27
గోధుమలు	95—115
కుసుమలు	134—135
నువ్వులు	260—300
ఇలాతి పలుకు —పెద్దది	250—260
ఆముదాలు	129—130
పెద్ద కందిపప్పు	145—152
చిన్న కందిపప్పు	133—140
మినప పప్పు	138—144
పెసర పప్పు	138—144
సెనగపప్పు	120—123
సిరిశనగపప్పు	116—118
ధనియాలు	165—200
ఇలాతికాయ	135—150

వెండి ధరలు:

నముద్రాల రాఘవులుగారి చంద్రయ్య

1. వెండిధర 1 కిలో	505—00
2. వెండిధర 10 గ్రాములు	5—20

మద్రాసు మార్కెట్

మద్రాస్, మే 8 :

వెండి ధరలు

వెండి కిలోగ్రాం	520—00
వెండి చిల్లర ధర 10 గ్రాం.	5—30
లోకల్ సిల్వర్ కిలోగ్రాం	520—00

బంగారం ధరలు

(14 క్యారెట్ల బంగారం)

1 గ్రాం చిల్లరగా	12—25

వగల బంగారం 22 క్యారట్లు

1 గ్రాం చిల్లరగా	18—75

24 క్యారెట్‌లు శుద్ధ బంగారం

10 గ్రాములు	189—00

వేరుశెనగ నూనె

మద్రాసు గిడ్డంగి వద్ద చిల్లరగా

100 కిలోగ్రాములు తోకు ధర (నామినల్)	467—08

అమ్మకం పన్ను అదనం

చిల్లర ధర కిలో 1 కి	5—00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రామ్స్

కొత్త వేసవికాలపువంట పీనట్లు	176—00

కొబ్బరినూనె

క్వింటల్ యం.యస్ మాల్ టిన్ను 1 కి 16.6 కి.గ్రా.

ఎం. ఎస్.	108—50

వేరుశెనగపిండి

(70 కిలోగ్రాముల బస్తా)

డి. ఎస్. ఆయిల్ కేక్ క్వాలిటీ	46—50

నువ్వులనూనె

అగ్‌మార్క్ 17 కిలోగ్రాం	82—00
చిల్లర ధర 1 కి గ్రా.	5—0

పంచదార

(100 కిలోగ్రా

వోపెన్ మార్కెట్ ధర	176

వైద్యరత్నం పి. ఎస్. వారియర్స్

REGD. TRADE MARK

ఆర్య వైద్యశాల

కొట్టక్కల్ (కేరళ రాష్ట్రం) స్థాపితము 1902

హెడ్ ఆఫీస్ టెలిఫోన్స్ — కొట్టక్కల్ ఎక్స్‌ఛేంజి

ఆఫీసు—మేనేజింగ్ ట్రస్టీకి		చీఫ్ ఫిజిషియన్	ఫోన్ నెం. 25
మేనేజర్‌కు ఎక్స్‌టెన్షన్‌తో	ఫోన్ నెం. 31	మేనేజింగ్ ట్రస్టీ నివాసం	ఫోన్ నెం. 27
నర్సింగ్‌హోమ్	ఫోన్ నెం. 44	మేనేజరు నివాసం	ఫోన్ నెం. 26

మద్రాసు బ్రాంచి

నెం. 1, కృష్ణమాచారి రోడ్, నుంగంబాక్కం, మద్రాసు—34. (ఫోన్ నెం. 811275)

—: ఇతర బ్రాంచీలు —

1. కోజికోడ్	ఫోన్ నెం. 2155	5. ఈరోడు	ఫోన్ నెం. 172
2. పాల్‌ఘాట్	ఫోన్ నెం. 104	6. తిరూరు	ఫోన్ నెం. 31
3. ,, సేల్స్‌డిపో	ఫోన్ నెం. 584	7. ఎర్నాకులం	ఫోన్ నెం. 33026
4. ఆల్వే		8. త్రివేంద్రం	ఫోన్ నెం. 3924

మరియు 100 అధికారం పొందిన ఏజన్సీలు డిపోలు గలవు.

మా కొట్టక్కల్ హెడ్ ఆఫీసునందును మరియు అన్ని బ్రాంచీలయందును నేర్పరులైన వైద్యులనుండి సలహాలు మరియు అసలైన ప్రామాణ్యమైన ఆయుర్వేద అవుషధములు లభించును. పోస్టుద్వారాకూడా కొట్టక్కల్‌నుండి మా ప్రధాన వైద్యునిచే వైద్య సలహాలు పంపబడును. మరియు మా ప్రధాన వైద్యు పర్యవేక్షణలో ఫిలిబిల్, నవరకిళి వాగైరాలవంటి ప్రత్యేక చికిత్సలు మా యొక్క స్వర్ణోత్సవ నర్సింగ్ హోమ్ కొట్టక్కల్ నందు జరుపబడును.

Aries

మేనేజింగ్ ట్రస్టీ

SIEMENS

సీమెన్స్ యొక్క కొత్త, విప్లవాత్మక చేటర్-ప్రీ స్టార్టర్

పల్లె ప్రాంతాలలో విద్యుత్తు ఒల్టేజి తరచుగా తగ్గిపోతూ ఉంటుంది. అట్టి అసాధారణ పరిస్థితిలో, స్టార్టరులోని మాగ్నెట్‌కు పూర్తి ఆకర్షణ శక్తి ఉండదు. దాని కాంటాక్టు 'చేటర్' చేయ వారంభిస్తుంది. అంటే, పరస్పరం తడతడ లాడనారంభిస్తుంది. దాని వల్ల, స్టార్టరు ఎంత మంచిదైనా, దాని కాంటాక్టు మరియు కాయిలు చాలా త్వరగా కమలిపోయి పోతాయి.

ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఏళ్ల తరబడి జంజాటం లేకుండా పనిచేయునట్లుగా, ఇప్పుడు స్టార్టరును సీమెన్స్ అద్వితీయంగా "చేటర్ ప్రూఫ్"గా తయారు చేశారు.

ఏకైక నవయుగ మహనీయ మంత్రం సర్వదా వాడండి సీమెన్స్ యంత్రం

సీమెన్స్ ఇండియా లిమిటెడ్

అహమదాబాదు ● బెంగుళూరు ● బొంబాయి ● కలకత్తా ● న్యూఢిల్లీ ● మద్రాసు ● నాగపూరు ● న్యూ ఢిల్లీ ● హైదరాబాదు ● పాట్నా ● రోర్‌కేలా ● త్రివేంద్రం ● విశాఖపట్టణం

అధికారులు డీలరు :—ఆంధ్ర, *సికింద్రాబాద్: పట్నీ అండ్ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్, ఇంజినీరింగ్ సేల్సు అండ్ సర్వీస్ కార్పొరేషన్, ●గ్రోలైన్స్ *చీరాల: యువైటెడ్ ఎలక్ట్రిక్ ఏజన్సీస్ *హిందూపూర్ : స్వామిఏజన్సీస్ *విజయవాడ : శ్రీ గురు ఎలక్ట్రికల్స్, *రాజమండ్రి : చౌదరి అగ్రికల్చరల్ ఏజన్సీస్ *విజయనగరం : సన్ ఇంజనీరింగ్ కంపెనీ *విడదవోలు: శ్రీ వేణుగోపాల్ ఇంజినీరింగ్ కంపెనీ.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. NageswaraRao, at the Andhra Pradesh Press, Gandhinagar, Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226



క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్న ప్రదర్శనలు!

గ్రేట్ ఓరియంటల్ సర్కస్

విజయవాడ .... జింఖానా గ్రౌండ్సులో

రోజూ 2 ఆటలు

సా. 6.30, రా 8.45 గం.కు,

ఆదివారం మ్యాటినీ 3 గంటలకు

* ఏనుగు సైకిల్ త్రొక్కుట అత్యద్భుతము
* కండరముల ప్రదర్శనలో వరల్డ్ రికార్డ్ స్థాపించిన శ్రీ మనోహర్ ఐక్ చేయు ప్రతిభని చూడతగినది.
* తమ ప్రాణాలను లెక్కచేయక 100 అంచాలబాలికలు చేయు అనేక పనులు తప్పక చూడండి!

SUVARNA

నేడే చూడండి! వర్ణచిత్రతో ప్రారంభం

విజయవాడ-శ్రీరామా

• ఫైజాగ్-దసపల్లా

శ్రీశ్రీనివాసవరి—

టైగర్ రాముడు

నటరత్న-పద్మశ్రీ N.T. రామారావు

రాజసులోచన-రంగారావు-రేలంగి-గిరిజ-జగ్గారావు

రచన-సముద్రాల ● సంగీతం-పద్మశ్రీ ఘంటసాల

నిర్మాతలు-వజ్రేశ్వరరాములు-పంతంగి నిర్వాణరావు

దర్శకత్వం-సి.యస్.రావు ● ప్రొడక్షన్ ఇంచార్జి

RAYBANG